నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
బుధవారం | 26 జూన్ 2024 | www.navatelangana.com

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గ్రామ పంచాయతీ కార్మిక యూనియన్ గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి కోరారు. మంగళవారం సిద్దిపేటలో సీఐటీయూ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానంతో జిల్లాలో గ్రామపంచాయతీ, ఉద్యోగ, కార్మికులను ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందన్నారు. ట్రాక్టర్ ప్రమాదంలో, ఎలక్ట్రిషన్ పనుల నిర్వహణలో అనేక మరణాలు జరుగుతున్నా ఎటువంటి ప్రమాద బీమా సౌకర్యం లేదన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారి డిమాండ్లను నెరవేర్చకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేష్, సీఐటీయూ జిల్లా సహాయ చొప్పరి రవికుమార్, నాయకులు కనకయ్య, యూనియన్ నాయకులు శంకర్, రాజనర్సు, మల్లయ్య, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలలుగా అందని జీతాలు



ధర్నాకు దిగిన కార్మికులు

నవతెలంగాణ- గజ్వేల్

సిద్దిపేట జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల జీతాలు ఇవ్వాలని కార్మికులు గజ్వేల్ ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాకు దిగిన కార్మికులకు సిద్దిపేట జిల్లా సీఐటీయూ అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు మారినా కార్మికుల పరిస్థితిని మార్చలేకపోతున్నారని, ఈ ప్రభుత్వం వచ్చిన ఆరేడు నెలల నుంచి జీతాలు పెండింగ్‌లోనే ఉంటున్నాయని ఆయన ఆవేదన చెందారు. కార్మికులు ఎలా జీవనం గడుపుతారని ఆయన అన్నారు. కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలని స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు స్వామి, మహాలక్ష్మి, యాదగిరి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్వాధీనం చేసుకున్న అధికారులు



నవ తెలంగాణ-కొండపాక

కొండపాక మండలం ఖమ్మం పల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అనధికారికంగా ఉంటున్న వారిని ఖాళీ చేయించి అధికారులు ఇళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం పల్లి గ్రామంలో 60 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించారు. ఇందులో 41 ఇళ్లను అర్హులకు కేటాయించారు రెండో జాబితాలో 19 ఇండ్లను తర్వాత పంపిణీ చేస్తామని ప్రకటించినప్పటికీ వాటిని పంపిణీ చేయలేకపోయారు. దాంతో అవి అలాగే ఉండిపోయాయి. ఎవరికి కేటాయించని ఇండ్లలో గ్రామానికి చెందిన పలువురు స్వాధీనం చేసుకొని నివాసం ఉంటున్నారు. అధికారికంగా కేటాయించన్నప్పటికీ ఇళ్లలో ఉంటున్న విషయం అధికారులకు తెలియడంతో నోటీసులు అందజేశారు. ఖాళీ చేయమని చెప్పినప్పటికీ చేయకపోవడంతో మంగళవారం తహశీల్దార్ దిలీప్ నాయక్ ఆధ్వర్యంలో త్రీ టౌన్ పోలీసుల సహకారంతో సిబ్బంది డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో అక్రమంగా ఉంటున్న వారి ఇళ్ల తాళాలు పగలగొట్టి ఇంట్లోని సామాను బయటపెట్టారు. తాళాలు వేసి ఇళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

యాంత్రిక పద్ధతిలో పత్తి సాగు

ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డా.ఎస్. శ్రీదేవి



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

యాంత్రిక పద్ధతిలో అధిక సాంద్రత పత్తి సాగు చేయడం జరిగిందని ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ ఎస్ శ్రీదేవి అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తొర్నల వ్యవసాయ పరిశోధన స్థానం మరియు ఏరువాక కేంద్రంలో అధిక సాంద్రత పత్తి నాటడంపై దేశ్‌పాండే ఫౌండేషన్ ఫీల్డ్ ఆఫీసర్‌లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో లక్ష 8 వేలు ఎకరాలలో పత్తి సాగు చేయడం జరుగుతుందన్నారు. సాధారణ పద్ధతిలో మొక్క అధికంగా పెరగడం, పంట కాలం ఎక్కువగా ఉండి గులాబీ రంగు పురుగు ఉధృతి పెరిగి దానిని నివారించడం కష్టంగా ఉంటుందన్నారు. అంతేకాకుండా కూలీల కొంతతో సాగు ఖర్చు అధికం అవుతుందన్నారు. యాంత్రికరణ పద్ధతిలో అధిక సాంద్రత పత్తి సాగు విస్తీర్ణం వరుసల మధ్య దూరం 90 సెం.మీ. మొక్కల మధ్య దూరం 20 సెం.మీ. ఉంటుంది. సాధారణ పద్ధతిలో ఒక ఎకరం వేయడానికి కూలీలు, విత్తనాల ఖర్చు ఎక్కువగా ఉంటుందని యాంత్రిక పద్ధతిలో వేసినపుడు అర గంటలో ఎకరం పొలం వేయవచ్చన్నారు. అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ పద్ధతిని గత రెండు సంవత్సరాలుగా వ్యవసాయ పరిశోధనా స్థానం, ఏరువాక కేంద్రం వారిచే సిద్దిపేట జిల్లా రైతుల పొలాల్లో ప్లంటర్‌తో ఎర్ర చల్కనెలల్లో వేసినపుడు 10 నుంచి 12 క్వింటాళ్ళ దిగుబడి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పల్లవి, శ్రీజయ, ఉమారాణి, శ్వేత, సరిత తదితరులు పాల్గొన్నారు.

నాగు చౌహాన్‌ను సన్మానించిన తన్వీర్



నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్‌గా నియమితులైన నాగు చౌహాన్‌ను టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్ మంగళవారం ఘనంగా సన్మానించారు. జహీరాబాద్ పట్టణంలో కార్యాలయంలో తన్వీర్‌ను నాగు చౌహాన్ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా.. ఆయన్ను శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం తన్వీర్ మాట్లాడుతూ.. పార్టీ సంక్షేమానికి కృషి చేసిన వారిని.. ఎల్లవేళలా పార్టీ కాపాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమ ంలో మాజీ సర్పంచ్ ముల్తాని పటేల్, తాజుద్దీన్, శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కాలనీ అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-ఏదీపీబొల్లారం

బీసీ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి అన్నారు. త్వరలో డ్రైనేజీ, సీసీరోడ్లు, నీటి సరఫరా, కరెంటు స్తంభాలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బీరప్ప యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కాలనీ అభివృద్ధి ఇన్నాళ్లకు గుర్తొచ్చిందా?

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బీసీ కాలనీ అభివృద్ధి ఇన్నాళ్లకు గుర్తుకు వచ్చిందా? అని మాజీ జెడ్పీటీసీని రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీసీ కాలనీలో డ్రయినేజీలు లేకుండా తాను స్వయంగా రాయించి.. ఎస్టిమేషన్ చేయించానని, ఒక సీసీ రోడ్డు కూడా పెట్టించినట్టు చెప్పారు. మొత్తంగా కోటి 51 లక్షలకు ఎస్టిమేషన్ కూడా జరిగిందన్నారు. అయితే ఇప్పుడు మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి వచ్చి తాను పనులు చేపిస్తున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నాలుగేండ్ల ను ంచి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. తాను కొట్లాడి పెట్టించిన పనులకు ఈనెల 14 తారీకున కౌన్సిల్‌లో తీర్మానం కూడా అయిందన్నారు. అలాంటి ఈరోజు వచ్చి.. ఆ పనులు తానే చేయిస్తున్నాని మాజీ జెడ్పీటీసీ చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు.

జులై 1 నుంచి కొత్త చట్టాలు అమలు

- ఐ.ఐ.టి ప్రొఫెసర్స్‌కు నూతన చట్టాలపై అవగాహన
- ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలపై అవగాహన కలిగుండాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

దేశ వ్యాప్తంగా జూలై 1 నుంచి కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అందుకనుగుణంగా నూతన చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సిన అవసరముందని ఎస్పీ చెన్నూరు రూపేష్ అన్నారు. మంగళవాం ఐఐటీహైదరాబాద్‌లో కొత్త చట్టాలపై అవగహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం-2023 ఈ చట్టాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలని సూచించారు. ఒక నేరం జరిగినప్పుడు ఫిర్యాదారుడు నేరుగా పోలీసు స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేసుకునే వారు. కానీ కొత్త చట్టాల ప్రకారం ఫిర్యాదుదారుడికి వీలుకాని సమయంలో సంబంధిత పోలీసు స్టేషన్‌కు మెయిల్, వాట్సాప్, ట్విటర్ ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం నూతన చట్టాలలో ఉందన్నారు. నేరాలు రెండు రకాలుగా ఉంటాయని, అవి ఒకటి పట్టదగిన నేరం, రెండోది పట్టకూడని నేరమన్నారు. పట్టదగిన నేరాలలో ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రిలిమినరి ఎంక్వయిరీ అనంతరం కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పట్టదగని నేరాలలో సంబంధిత మెజిస్ట్రేట్ నుంచి అనుమతి పొందిన తర్వాత కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒకే కేసుల్లో పట్టదగిన, పట్టకూడని నేరాలున్నట్లయితే అందులో పట్టదగిన నేరానికి సంబంధించిన సెక్షన్ ఉన్నట్లయితే కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఏ సందర్భాలలో ఒక వ్యక్తిని అరెస్టు చేయవచ్చు, అరెస్టు చేయాలంటే పోలీస్ అధికారి కానవసరం లేదన్నారు. ఒక వ్యక్తిని ఇతరుల హక్కులకు భంగం కలిగిస్తున్నాడని గానీ, ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తున్నాడనిగాని గుర్తించినట్లైతే ఆ వ్యక్తిని సామాన్య పౌరుడు కూడా అరెస్ట్ చేయవచ్చన్నారు. అతను తిరిగి అలాంటి చర్యలు చేయకుండా ఉండే విధంగా నిలువరించవచ్చన్నారు. అరెస్టు చేసి ఆరు గంటల వ్యవధిలో సంబంధిత పోలీస్ స్టేషన్లో హాజరు పరచవలసి ఉంటుందన్నారు. ఏడు సంవత్సరాల లోపు శిక్ష ఉన్న కేసులలో నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాల్సిన అవసరం లేదన్నారు. అరెస్టు నోటీసు ఇచ్చి అందులోని నియమాలకు కట్టుబడి ఉండాలని సూచించవచ్చు అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి, ప్రమాదానికి గురి అయిన వ్యక్తిని దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తరలించాలని తక్షణం స్పందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడిన వారమౌతామన్నారు. రోడ్డు ప్రమాదం బారిన పడిన వారికి తక్షణ సాయం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ సూచించారు ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పి.రవిప్రసాద్, ఐఐటిహెచ్ డైరెక్టర్ బి.యస్. మూర్తి, రిజిస్టర్ బి.వెంకటరావు, డీన్ అడ్మిన్ ప్రేమ్ పాల్, డీన్ అకాడమిక్ భరత్ భూషణ్, ఫణిగ్రాహి, ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

ఆగి ఉన్న ట్యాంకర్‌ను ఢీకొన్న డీసీఎం

ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి

- డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఆగి ఉన్న ట్యాంకర్‌ను డీసీఎం ఢీకొట్టడంతో.. బీహార్‌కు చెందిన ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. డీసీఎం డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. పటాన్‌చెరు ముత్తంగి ఓఆర్ఆర్ రింగ్ రోడ్‌పై మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు మండలం ముత్తంగి జంక్షన్ సమీపంలో మంగళవారం తెల్లవాంఝజామున ఆగి ఉన్న సిమెంట్ ట్యాంకర్‌ను మేడ్చల్ నుంచి పటాన్‌చెరు వైపునకు వస్తున్న ఐషర్ డీసీఎం వాహనం ఢీ కొట్టింది. ఐషర్ వాహనం క్యాబిన్‌లో ఉన్న బీహార్‌కు చెందిన ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవర్ సాయికు తీవ్ర గాయాలు అయ్యాయి. ఐచర్ వాహనం మేడ్చల్‌లో కోళ్ల లోడ్ ఖాళీ చేసి పటాన్ చెరు వైపు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గాయపడిన డీసీఎం డ్రైవర్ సాయి రామ్‌ను, మృతిచెందిన ఇద్దరు కూలీల మృత దేహాలను పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డ్రైవర్ నిద్ర మత్తే కారణమని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఈ మేరకు పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

క్లబ్‌కు మంచి పేరు తీసుకురావాలి

మాజీ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ ఎస్.రవీందర్ గౌడ్

నవతెలంగాణ-జోగిపేట



సేవా కార్యక్రమాల్లో ముందుండాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్ సూచించారు. జోగిపేట లయన్స్ క్లబ్ 49వ ఇన్‌స్టాలేషన్ నైట్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతుందన్నారు. పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మమేకమైతుం దన్నారు. 2024-25 సంవత్సరానికిగాను నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సేవా కార్యక్రమాలను బలోపేతం చేయాల న్నారు. పర్మినెంట్ కార్యక్రమాలు చేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందన్నారు. లయన్స్ క్లబ్ కు మంచి గుర్తింపు ఉందన్నారు. జోగిపేట ప్రాంతంలో 49 ఏండ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. లయనిజాన్ని మరింతగా విస్తరింప చేయాలని సూచించారు. అన్ని క్లబ్‌ల కంటే జోగిపేట క్లబ్ బెస్ట్‌గా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జోగిపేట పట్టణ అధ్యక్షులు ఆల్లె శ్రీకాంత్, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కోశాధికారి జి.సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రవి శేఖర్ రెడ్డిలతోపాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ ఎస్. జగన్మోహన్‌రెడ్డి, పీఆర్‌ఓ ఎం.పద్మనాభ రెడ్డి, ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ ఎస్. కృష్ణారెడ్డి, డైరెక్టర్లుగా ఎస్.నారాయణరెడ్డి, డాక్టర్ కే.అనంతరెడ్డి, విఠల్‌రావు, ఎం.జగన్మోహన్‌రెడ్డి, వర్మ, ఎస్.సురేందర్ గౌడ్, టిఎల్. శ్రీనివాస్, యశ్వంత్ రెడ్డి, రంగా సురేష్, సభ్యులు పి.ప్రవీణ్, ఎం.విజయ్ కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజు, సుధాకర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల మిగులు పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బదిలీలు, పదోన్నతుల్లో ఉపాధ్యాయులు జాయిన్ కాకుండా ఉన్న మిగులు పోస్టులను తక్షణమే సీనియార్టీ జాబితాలో తదుపరి ఉన్న ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. నారాయణఖేడ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన టీఎస్‌యూటీఎఫ్ డివిజన్ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కొంతమంది ఉపాధ్యాయులు రెండు, మూడు సబ్జెక్టుల్లో పదోన్నతులకు ఎంపిక అయ్యారని.. వారు కోరుకున్న సబ్జెక్టు మినహాయించి మిగతా సబ్జెక్టుల్లో వారిని తొలగించి మిగతా ఉపాధ్యాయులతో భర్తీ చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని, రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ తొందరగా అందేటట్లు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. జీవో నెంబర్ 12ను సవరించి పీఎస్ హెచ్ఎం పోస్టులకు బీఈడీ చేసిన వారిని కూడా అర్హులుగా గుర్తించి వారికి కూడా పిఎస్ హెచ్ఎం పదోన్నతులు ఇవ్వాలని కోరారు. పాఠశాలలో సర్వీస్ పర్సన్లను వెంటనే నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శిలు ఏసప్ప, నరేష్, అనురాధ,నారాయణఖేడ్ డివిజన్లోని వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, అంజయ్య, జ్యోతి లింగం, అప్పారావు, సర్దార్, శ్రీరామ్ నాయక్, రాములు, వాసునాయక్, శివకుమార్, విఠల్ పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన జూనియర్ డాక్టర్ల సమ్మె

నవ తెలంగాణ - సిద్దిపేట



తమ న్యాయమైన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని జూనియర్ డాక్టర్లు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి రెండో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు వచ్చే స్టైఫండ్ ప్రతినెల ఇవ్వాలని, ఉస్మానియా ఆస్పత్రిని ఆధునికరించాలని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు అన్ని రకాల మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని, సౌకర్యాలు లేక, మందులు లేక జూనియర్ డాక్టర్లపై దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, చదువుకుంటున్న వైద్య విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, లైబ్రరీ సౌకర్యాలు కల్పించాలన్నారు. త్రాగునీరు అందించాలని, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. అత్యవసర విధులలో మాత్రమే పాల్గొంటున్నట్లు జూనియర్ డాక్టర్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో జరిగిన చర్చలు సఫలం కాలేదన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెలో పాల్గొంటామన్నారు.

రంగయ్య డాక్టర్ మరణం బాధాకరం

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో అనాటి కాలంలో సుదీర్ఘ కాలంగా ఆర్.ఎం.పి డాక్టర్‌గా ప్రజలకు వైద్య సేవలు అందించిన డాక్టర్ రంగయ్య మరణం చాలా బాధాకరమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లో



రంగయ్య డాక్టర్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. రంగయ్య డాక్టర్ మరణించడం తననేంతగానో కలిచి వేసిందని చాడ వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గడిపె మల్లేశ్, అయిలేని సంజీవరెడ్డి ఎగ్గోజు సుదర్శన్ చారి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్, గూడ పద్మ,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువు వాటాపై రెండు గ్రామాల మధ్య గొడవ

- ఇరువురికి నచ్చచెప్పిన సిఐ జాన్ రెడ్డి

నవతెలంగాణ- కౌడిపల్లి



చెరువు వాటాపై రెండు గ్రామాల మధ్య గొడవ జరిగింది. మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద వెలమకన్నా, సదాశివపల్లి గ్రామస్తులతో చెరువు విషయంపై మాట్లాడటానికి ఫిషరీస్ ఏడి నర్సింగరావు పిలిపించారు. గత కొన్నేళ్లుగా వెలమకన్నా, సదాశివపల్లి గ్రామాల మధ్య ఉన్న కనికల చెరువు ఉంది. మాట మాట పెరిగి కనికల చెరువు మాది అంటే మాది అంటూ గొడవకు దిగారు. కనికల విస్తీర్ణం 120 ఎకరాలు ఉంది. గతంలో చెరువు వెలమకన్న గ్రామానికి ఉండేదని 2014లో సదాశివపల్లి గ్రామపంచాయతీ ఏర్పడ్డాక 2022లో సొసైటీ ఏర్పాటు చేసి ఎవరికి చెప్పకుండానే 100 ఎకరాల చెరువును సదాశివపల్లికి చేయడమేమిటని వెలమకన్నా ముదిరాజ్ సంఘం సొసైటీ సంఘం సభ్యులు గొడవకు దిగారు. మిగిలిన 20 ఎకరాలు శిఖం వెలమకన్నా గ్రామానికి వాటా ఇవ్వాలంటూ వెలమకన్నా ముదిరాజ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి తెలియకుండా గుట్టుగా సదాశివపల్లి గ్రామానికి 100 ఎకరాల చెరువు రికార్డులో ఎక్కించటం ఏమిటని వెలమకన్నా గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు గొడవకు దిగారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద రెండు గంటలపాటు వాగ్వాదం నెలకొంది. రెండు గ్రామాల ప్రజలు చెరువు మాదంటే మాది అంటూ వాగ్వాదానికి దిగారు. సొసైటీ ఏర్పడినప్పుడు ఫిషరీస్ ఏడి నర్సింగరావు వెలమకన్న గ్రామస్తులు తమ చెరువు అని చెబితే చెరువులో మీకు కూడా వాటా ఇస్తానని వెలమకన్నా సొసైటీ సభ్యులకు చెప్పకుండానే సదాశివపల్లి సొసైటీ ఏర్పాటు చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా వాటా 20 ఎకరాలు రావాల్సి ఉంది అది ఇవ్వకుంటే దేనికైనా సిద్ధమని, అప్పటి వరకు చెరువులో చేపలు పట్టడం ఆపమని, సొసైటీ సభ్యులకు ఎవరికైనా ఎలాంటి హాని జరిగినా ఫిషరీస్ ఏడి నర్సింగరావుదే బాధ్యత అంటూ వెలమకన్నా గ్రామస్తులు ఏడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు గ్రామాల మధ్య చిచ్చు పెట్టింది ఏడి అని, రెండు గ్రామాల సొసైటీ సభ్యులను కూర్చోబెట్టి మాట్లాడతానని చెప్పడంతో పాటు వాటా ఇప్పిస్తానని చెప్పి ఎవరికి తెలియకుండానే మోసం చేసి సదాశివ పల్లి సొసైటీ చేయడం సరికాదని వెలమకన్నా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని రెండు గ్రామాల ప్రజలకు నచ్చజెప్పి చెదరగొట్టారు. ఫిషరీస్ ఏడి నర్సింగరావు మాట్లాడుతూ చెరువు కట్ట శిఖం సదాశివపల్లికి చెందిందని గవర్నమెంట్ రూల్స్ ప్రకారం మిగిలిన 19 ఎకరాల శిఖం ఎవరికి ఇవ్వాల్సిన అవసరం ఉండదన్నారు. చట్ట ప్రకారమే పనిచేస్తామని చట్టానికి విరుద్ధంగా అధికారులు పనిచేయరని, రికార్డు ప్రకారం పని చేయటమే అధికారుల పని కానీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడకూడదన్నారు. అనంతరం వెల్మకన్నె గ్రామానికి చెందిన కొందరు చెరువులో చేపలు కట్టడంతో మళ్లీ రెండు గ్రామాల మధ్య గొడవ తలెత్తింది. స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి చెరువు వద్దకు వచ్చి ఇరువర్గాలకు నచ్చజెప్పి పంపించారు. ఎలకమకన్నే ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాగులు, అశోక్, కనికల చెరువులో వెల్మకనే గ్రామానికి మా వాటాగా 19 ఎకరాలు ఉండడంతో మాకు ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని రోజుల వరకు చెరువులో రెండు గ్రామాల ప్రజలు చేపలు పట్టరాదని ఎస్ఐ రంజిత్ రెడ్డి ఇరువురికి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ శ్రీహరి, రెండు గ్రామాల ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీలను అభివృద్ధి చేయాలి

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ

నవ తెలంగాణ-సంగారెడ్డి/సిద్దిపేట కలెక్టరేట్/మెదక్



ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ఆమె అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతి అంగన్ వాడీ సెంటర్‌లో ప్లే మ్యాట్ ఏర్పాటు, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలలో సివిల్ వర్క్స్ త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడీ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడీ టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గమనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలన్నారు. 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్‌గా పౌష్టికాహారం అందించాలన్నారు. శారీరక, మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాల ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ కలెక్టర్లు జిల్లా కలెక్టర్‌లు వల్లూరు క్రాంతి, ఎం.మను చౌదరి, రాహుల్‌రాజ్, మూడు జిల్లాల అదనపు కలెక్టర్లు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతగా రంగారెడ్డి జట్టు

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ బైండ్లకుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా రంగారెడ్డి జిల్లా జట్టు, రన్నర్ టీమ్‌గా వికారాబాద్ జట్టు నిలిచాయి. సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చేల్, హైదరాబాద్ జిల్లాల స్థాయిలో బైండ్ల కుల యువజన క్రికెట్ టోర్నమెంట్‌ను రంగారెడ్డి జిల్లాలోని నాగర్‌గూడ మండలం షాబాద్‌లో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో ఐదు జిల్లాలకు చెందిన ఆరు టీంలు పాల్గొన్నాయి. ఆరు టీంలకు డ్రా ప్రక్రియ ద్వారా మూడు నాకౌట్ మ్యాచ్ లు నిర్వహించి, నాకౌట్ దశలో గెలిచిన మూడు టీమ్‌లకు డ్రా తీసి ఒక టీంను వికారాబాద్‌ను ఫైనల్ కు పంపించడం జరిగింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల మధ్య ప్రీ ఫైనల్ మ్యాచ్ జరగగా రంగారెడ్డి జిల్లా ప్రీ ఫైనల్‌లో గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్ మ్యాచ్ వికారాబాద్ వర్సెస్ రంగారెడ్డి జిల్లాల జట్ల మధ్య రసవత్తరంగా సాగింది. ఈ మ్యాచ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన రంగారెడ్డి జిల్లా జట్టు బైండ్ల యువజన క్రికెట్ టోర్నమెంట్ 2024 కప్‌ను దక్కించుకుంది. వికారాబాద్ జిల్లా జట్టు రన్నరప్‌గా నిలిచింది.ఆడిన మూడు మ్యాచ్‌లలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన బైండ్ల శివకుమార్ మహాలింగాపురంకు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దక్కగా, ఫైనల్ మ్యాచ్‌లో మంచి బౌలింగ్, బ్యాటింగ్ ప్రదర్శన ఇచ్చిన బైండ్ల చెన్నం రాజ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌ను దక్కించుకున్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలు రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి రామచందర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు బైండ్ల కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైండ్ల యాదగిరి, రాష్ట్ర కోశాధికారి బైండ్ల రామక్రిష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బైండ్ల రాములు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి నరసింహులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సునీల్, శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బైండ్ల జగదీష్, ఐదు జిల్లాల కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌కు రిటైర్డ్ డీఎస్పీ ఏపూరి విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటలు ఆడే చదువుకునే యువతి యువకులకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. బహుమతుల ప్రధాన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఈ టోర్నమెంటుకు బైండ్ల యువకుల నుంచి తామనుకున్న దానికంటే అధికంగా హాజరు కావడంతో సంతోషం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
2
సంగారెడ్డి
బుధవారం | 26 జూన్ 2024 | www.navatelangana.com

రూ.8 లక్ష విలువైన గుట్కా పట్టివేత



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో మంగళవారం గుట్కా షాపులపై దాడులు చేశారు. ఈ దాడిలో బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని జ్యోతినగర్‌కు చెందిన దత్తు అనే వ్యాపారి వద్ద రూ.8లక్షల విలువైన గుట్కాను పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దశరథ్, ఏఎస్ఐ నారాయణ, హెడ్ కానిస్టేబుళ్ల సంజీవ్, చంద్రశేఖర్, మల్లేశం, కానిస్టేబుళ్ల సంజీవ్, జైపాల్, స్వరూప, అశోక్, హెచ్ జి.నాగేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-సంగారెడ్డి

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొర్ర ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డిలోని ఐబి వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బొర్ర ప్రవీణ్ యాదవ్ మాటాడుతూ.. గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలన్నారు. గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని కోరారు. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలన్నారు. జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోచారం రాములు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్, జిల్లా ఉపా ధ్యక్షులు ముత్తిరెడ్డి, శ్రీనివాస్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు ద్వారక రవి, బీజేవైఎం సీనియర్ నాయకులు సోమ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



అనుమతి లేనిదే నిర్మాణాలు చేపట్టొద్దు

నవతెలంగాణ-అమీన్‌పూర్

అనుమతి లేనిదే నిర్మాణాలు చేపట్టొద్దని అమీన్‌పూర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎం.పవన్ తెలిపారు. అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మున్సిపాల్టీ పరిధిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను మంగళవారం ఆయన ఆధ్వర్యంలో కూల్చివేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. ఎవరైనా నిర్మాణాలు చేపట్టాలంటే.. విధిగా అనుమతి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు. అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలో రిజిస్ట్రేషన్ ల్యాండ్ ఒక చోట ఉంటే.. భవన నిర్మాణాలు మరో చోట చేపడుతున్నారన్నారు. దీన్ని గుర్తించి అక్రమ కట్టడాలను నిలిపివేశామన్నారు. భవిష్యత్తులోనూ ఇబ్బందులు రాకుండా ఉండాలంటే అన్ని అనుమతులు కరెక్టుగా ఉండేలా చూసుకోవాలని మున్సిపల్ వాసులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్‌కు చెందిన అర్బాజ్ అనే బాలుడు సోమవారం హైదరాబాద్ నుంచి తప్పిపోయి సంగారెడ్డికి రాగా.. పోలీసులు గుర్తించి స్టేషన్‌కు తీసుకెళ్లిన విషయం విధితమే. అయితే ఈ విషయం దినపత్రికల్లో ప్రచురితం కావడంతో.. బాలుడి తల్లిదండ్రులు ఆ వార్త చూసి మంగళవారం సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. కాగా ఆ బాలుడిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడి తండ్రి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి పట్టణ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.



నూతన జోనల్ కమిషనర్‌ని కలిసిన కార్పొరేటర్ పుష్ప

నవతెలంగాణ-రామచంద్రాపురం

జోనల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్‌రెడ్డిని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్‌లో ఉన్న సమస్యలు.. సండే మార్కెట్, బస్సు రూట్, మిగిలి ఉన్న సీసీరోడ్, హిందూ స్మశానవాటిక అభివృద్ధి, సెంటర్ డివైడర్, సమస్యల గురించి చర్చించినట్టు కార్పొరేటర్ పుష్ప తెలిపారు. కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు సతీష్ జోనల్ కమిషనర్‌ని సన్మానించారు.



అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో రూ.8 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను ప్రారంభించినట్టు ఆందోల్ జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజ్ తెలిపా రు. మున్సిపల్ కమిషనర్ తిరుపతితో కలిసి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14వ ప్రణాళిక సంఘం నిధుల నుంచి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. వార్డును జోగిపేట్ పట్టణములో ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని, వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో వుంటూ సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శరత్ బాబు, 12వ వార్డు ప్రజలు వుస నాగరాజ్, శ్రీశైలం, ప్రభు,డాకూరీ పాపయ్య, మల్లేశం, వెంకటేశం, రాజు యాదగిరి, శ్రీనివాస్, విఠల్ శివకళ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



శివానగర్ కంచర్ల రహదారి పనులను పర్యవేక్షించిన ఎంపీపీ

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని శివనగర్ నుంచి పటాన్చెరు మండలం కంజర్ల కంచర్ల వరకు కొనసాగుతున్న రహదారి మరమ్మతు పనులను ఎంపీపీ రవీందర్ గౌడ్ రవీందర్ గౌడ్ బృందం మంగళవారం పర్యవేక్షించారు. ఈ ప్రాంతాల మధ్య రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో.. విద్యార్థులు, రైతులు, ఇతరత్రా వ్యాపార వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాంతో మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టినట్టు ఎంపీపీ తెలిపారు. ఈ మేరకు శివనగర్, రాళ్లకత్వ, సోలక్‌పల్లి, నర్సాపూర్, పటాన్చెరు వెళ్లే ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం నాయకులు బత్తుల మహేష్, జింకల రవి, సత్యనారాయణ, రవీందర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయంతోనే రైతు భరోసా

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఆన్‌లైన్ ద్వారా రైతుల అభిప్రాయ సేకరణ చేసిన మంత్రి





నవతెలంగాణ-జహీరాబాద్, రాయికోడ్

రైతులందరి అభిప్రాయం మేరకే రైతు భరోసా కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఉగ్గెల్లి, అలాగే రాయికోడ్ మండల కేంద్రంలోని రైతు వేదికల్లోల మంగళవారం ఆన్‌లైన్ ద్వారా మంత్రి.. రైతుల అభిప్రాయాన్ని సేకరించారు. రైతు భరోసా పథకం విధివిధానాలు రూపొందించడానికి ప్రతి రైతు వేదిక నుంచి రైతుల అభిప్రాయం సేకరిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని కూడా నియమించిందన్నారు. రైతుల అభిప్రాయాల ఆధారంగానే ఈ పథకం విదీవిధానాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రంజోల్ గ్రామ రైతు మోహన్ తన అభిప్రాయం చెబుతూ.. నిజంగా సాగు చేస్తున్న రైతులకు సాగు భూమి పరిధి పెటకుండా.. ఈ పంట సాయం అందించాలన్నారు. సకాలంలో సీజన్ మొదట్లోనే ఈ సాయం అందజేయాలన్నారు. పట్టాదారులకు సంబంధం లేకుండా నిజంగా సాగు చేసే కౌలు రైతులకు ఈ పథకం వర్తింపజేయాలన్నారు. రాయికోడ్‌లో చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తమ అభిప్రాయాలు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జహీరాబాద్‌లో సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, వ్యవసాయ అధికారులు ప్రవీణ, వెంకటేష్, లావణ్య, వినోద్, నవీన్ కుమార్ విస్తరణాధికారులు ప్రదీప్ కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్, భూమేష్ ,సంపత్, సాయిలు, షరీఫ్, రైతులు మోహన్, రంగారెడ్డి, సంజీవరెడ్డి, కిషన్, డైమండ్ జమీర్ జయరాజ్, రాయికోడ్‌లో డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డి.సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారులు శివకుమార్, అభినాష్ వర్మ, మహేష్ చౌహాన్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సాగులో సమస్యలు తలెత్తకుండా రైతు నేస్తం : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-కొండాపూర్

అన్నదాతలకు సాగులో సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం 'రైతు నేస్తం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి చేపట్టిన వీడియో కాన్ఫరెన్స్‌లో కొండాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి ఆన్‌లైన్ ద్వారా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరు పై ప్రతీ మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. వానాకాలంలో వివిధ పంటల సాగు విధానం, చీడపీడల నివారణ, ఎరువుల యాజ మాన్యం వంటి అంశాలపై జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలతో వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కొండాపూర్ రైతు వేదికలో నిర్వహించిన రైతునేస్తం అవగాహన కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, వ్యవసాయ అధికారులు గణేష్, ప్రతిభ, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైతులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల ఉనికిని కనుగొనడానికి పోలీసు జాగిలాలు

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో గల స్నిఫర్, నార్కోటిక్, ఎక్స్‌ప్లోసివ్స్‌ను నివృత్తి చేయగల సామర్థ్యమున్న జాగిలాల సేవలను వినియోగించుకొని సత్ఫలితాలు రాబట్టాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డిలో ఉన్న డాగ్ స్క్వాడ్‌ను మంగళవారం సందర్శించి, జాగిలాల పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి, నార్కోటిక్ డ్రగ్, ఓపియం, ఆల్ప్రాజోలం వంటి మాదక ద్రవ్యాల మూలాలు లేకుండా చేయడానికి జిల్లా పోలీసు శాఖ అహర్నిశలు కృషి చేస్తున్నదన్నారు. గంజాయి, అల్ప్రాజోలం వంటి మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జాగిలాల సేవలను వినియోగించుకొని మరిన్ని సత్ఫలితాలు రాబట్టాలన్నారు. డాగ్ హ్యాండ్లర్స్ విశ్వనాథమ్, మొగులయ్య, జగదీశ్వర్, అంజయ్యలతో మాట్లాడుతూ.. శిక్షణలో ఏమాత్రం ఏమరపాటు తగదని నాణ్యమైన శిక్షణను అందించి, మాదక ద్రవ్యాల అచ్చుకిని గుర్తించే విధంగా ఉండాలని సూచించారు.

ఫుడ్ సేఫ్టీపై నిర్లక్ష్యం వొద్దు..

- కల్తీ చేస్తే కఠినచర్యలు
- ఎఫ్ఎస్ఎస్ ఏఐ, ఫుడ్ సేఫ్టీ అండ్ వీల్స్ బృందం ముమ్మర తనిఖీలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఫుడ్ సేఫ్టీపై నిర్లక్ష్యం వద్దని.. కల్తీ చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎఫ్ఎస్ఎస్ ఏఐ, ఫుడ్ సేఫ్టీ అండ్ వీల్స్ బృందం వ్యాపారస్తులను హెచ్చరించింది. ఆరోగ్య శాఖ మంత్రి, కమీషనర్ ఫుడ్ సేఫ్టీ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పటాన్‌చెరు మండలంలోని చిట్కుల్‌లో గల తెలంగాణ సంఘీక సంక్షేమ బాలికాల వసతి గృహం, పలు ప్రయివేటు హాస్టల్లో ఈ బృందం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాసిరకం ఆహార పదార్థాలను, గడువు ముగిసిన ఆహార పదార్థాలను ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని.. హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఇతర ఆహార వ్యాపారుస్తులను హెచ్చరించారు. చిట్కుల్ గ్రామంలో గల తెలంగాణ సంఘీక సంక్షేమ బాలికాల వసతి గృహంలో తనికీలు నిర్వహించగా ముర మరాలు, ఎండు కొబ్బరిలో తయారీ తేదీ లేకపోవటం, గసగసాలు లో బ్లాక్ బ్యాగ్స్(లక పురుగులు) వుండటం, వంటగది ప్రాంగణంలో ఈగలు వుండటం, సరియైన నియంత్రణ, నిర్వహణ లేకపోవటం, ఫుడ్ హ్యాండ్లర్లకు మెడికల్ రికార్డు లేకపోవడం, ఫుడ్ హ్యాండ్లర్లకు తలపాగాలు(హెడ్ క్యాప్స్) అప్రాన్లు లేకపోవటం, ఆహార నిర్వాహకులు పరిశుభ్రత శిక్షణ లేకపోవటం, అపరిశుభ్రమైన నిలువ పాత్రలు, ముడి పదార్థాల కంటైనర్ వుండటం, త్రాగునీటి పిఎచ్ పరిమితికి తగ్గి ఉండటం వారి దృష్టికి వచ్చింది. అలాగే శ్రీరామ్ లగ్జరీ పురుషుల ప్రైవేట్ హాస్టలను తనికీలు నిర్వహించగా ఎఫ్‌బీఓ, ఎఫ్ఎస్ఎస్ఏ లైసెన్స్ లేకపోవటం, డస్ట్‌బిన్లు తెరవబడి వుండటం, సరైన వంట గది/తయారీ ప్రాంతం లేకపోవటం, నీరు నిలువ వుండే టంకు దుమ్ము తుప్పు పట్టి వుండటం, కూరగాయలు నాసిరకంగా వుండటం, లేబుల్ లేని అశోక కస్తూరి మేతి, ప్రియం కోరేరి మేతి మరియు రూ. 700 విలువయిన జీడిపప్పు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. తాగునీటి పీహెచ్ పరిమితికి తగ్గి వుండటం గమనించారు. రిఫ్రిజిరేటర్ పనిచేయకుండా వుండటం, ఫుడ్ హ్యాండ్లర్స్‌లకు మెడికల్ సర్టిఫికేషన్ లేకుండా వుండటం వంటివి వారి దృష్టికి వచ్చింది. వ్యాపారస్తులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

సిద్ది వినాయక ఆలయానికి పోటెత్తిన భక్తులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

సంగారెడ్డి జిల్లాలోనే ప్రసిద్దిగాంచిన రేజింతల్ సిద్దివినాయక ఆలయంలో మంగళవారం అంగారక చతుర్థిని పురష్కరించుకుని భక్తులు పోటెత్తారు. వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున సందర్శకులు రావడంతో.. ఆలయ పరిసరాలన్నీ కిటకిటలాడాయి. మంగళవారం రోజు చతుర్థితో ప్రత్యేకత ఉండడంతో . వివిధ రాష్ట్రాల జిల్లాల సంగారెడ్డి, ఆందోల్, నారాయణఖేడ్ జహీరాబాద్ బీదర్ ఉమ్నాబాద్, గుల్బర్గా పట్టణాల నుండి భక్తులు పాదయాత్రగా రాత్రి నుంచే ఆలయానికి వచ్చారు. ఉచిత ప్రత్యేక దర్శనాల కోసం గంటల పాటు భక్తులు లైన్లలో బారులు తీరారు. కాగా ఆలయాన్ని నిర్వాహకులు అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. అంతేకాకుండా ఆలయ ట్రస్టు భక్తమండలి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేశారు. పాదయాత్రగా వచ్చే భక్తులకు రోడ్డు వెంబడి పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్ రూరల్ సీఐ నైముద్దీన్, హద్నూర్ రాహికోడ్ రాము నాయుడు, వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, డీసీసీబీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఆలయ గర్భగుడిలో హారతి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.



ఆలయాన్ని దర్శించుకున్న ఎస్పీ..

జిల్లా ఎస్పీ రూపేష్ కుటుంబ సమేతంగా గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆయనకు ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో భగవంతుడికి హారతి చేసి.. వేద మంత్రాలతో ఎస్పీ ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, రూరల్ సీఐ నహిమెద్దిన్, ఎస్సైలు రామునాయుడు, వెంకట్ రెడ్డి, పోలీస్‌లు ఉన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- సదాశివపేట సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సదాశివపేట

గ్రామాల్లో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. సదాశివపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులుగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో కరెంటు కోతలు లేకుండా చూడాలని, వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో వ్యాధులు ప్రబలించకుండా జాగ్రత్తలు తీసుకో వాలని వైద్యశాఖ అధికారులకు సూచిం చారు. అదేవిధంగా గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. విధుల నిర్వహణలో అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు. అనంతరం ప్రజాప్రతినిధుల పదవి కాలం ముగిస్తుండడంతో వారిని ఎమ్మెల్యే ఘనంగా సన్మానిం చారు.కార్యక్రమంలో ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణ, ఎంపీడీవో లక్ష్మి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో అధిక లాభాలు



నవతెలంగాణ-జహీరాబాద్

సేంద్రియ సాగుతో అధిక లాభాలు సాధ్యమని కెవికె శాస్త్రవేత్త ఈ స్వామి అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండలానికి చెందిన రైతులకు స్థానిక కేవీకేలో సేంద్రియ సాగుపై రెండ్రోజులుగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున ఆయన మాట్లాడుతూ.. పొలంలో మట్టిని సేకరించే విధానం, మట్టి పరీక్ష ప్రాముఖ్యత , భూసారా పరీక్ష కార్డుల అనుసరించి ఎరువులు వేయడం వలన కలిగే లాభాల గురించి వివరించారు. వి. రమేష్ పంటల సేద్య శాస్త్రవేత్త, శ్రీకాంత్ ఫామ్ మేనేజర్ సేంద్రియ ఎరువులైన వెర్మీ కంపోస్ట్, నాడెప్ కాంపోస్ట్, పంచగవ్య, ఘన జీవామృతం మరియు ద్రవ జీవావృతం రైతులకు ఎలా చేసుకోవాలని ప్రదర్శించారు. వాటి ఉపయోగాలను వాడే విధానం గురించి, పంటలపై వచ్చే చీడపీడల గురించి వివరించి, పర్యావరణంలో దొరికే ఆకులతో దశపర్ని కషాయం, బ్రహ్మాస్త్రం, పుల్లటి మజ్జిగ తయారీలపై ప్రదర్శించి వాటి ఉపయోగాలను వాడే విధానం గురించి వివరించారు. జి. శైలజ శాస్త్రవేత్త ఉద్యాన విభాగం వర్షకాలంలో పండించే పంటల సాగు, నారుమాడి పెంపకం గురించి వివరించారు. యమ్.కైలాష్ శాస్త్రవేత్త పశు సంరక్షణ పాడి పశువుల సంరక్షణ పాల దిగుబడిలో మెలకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి బి.బిక్షపతి అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ హాజరై.. శిక్షణ పొందిన రైతులకు సర్టిఫికెట్ అందజేశారు. సేంద్రీయ వ్యవసాయం ప్రతి ఒక్క రైతు చేయాలని.. కనీసం వాళ్ళ ఇంటికోసం అయినా సేంద్రీయ పంటలు పండించాలన్నారు. తద్వారా ఆరోగ్యాన్ని కూడా కాపాడుకున్న వారవుతారన్నా రు. ఈ కార్యక్రమంలో డీడీఎస్ కెవికే సిబ్బంది జగన్, లక్ష్మణ్, శ్రీధర్, కంగ్టి మండల రైతులు పాల్గొన్నారు.

నేడు ఝురాసంగానికి మంత్రి దామోదర రాక

- నిమ్జ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్న మంత్రి



నవతెలంగాణ-ఝురాసంగం

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం, న్యాల్కల్, మండలాల్లో ఏర్పాటు చేయనున్న నిమ్జ్ ప్రాజెక్టు కింద భూములను కోల్పోయిన బాధితులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేడు(బుధవారం) చెక్కుల పంపిణీ చేయనున్నట్టు స్థానిక తహసిల్దార్ సంజీవరావు తెలిపారు. ఝురాసంగం మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఉదయం 11.45 లకు ఝురాసంగం మండలంలోని ఎల్గోయి, న్యాల్కల్ మండలంలోని ముంగి గ్రామాల లబ్ధిదారులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఎల్గోయి 211, ముంగి 62 చెక్కులను పంపిణీ చేస్తారన్నారు. లబ్ధిదారులు సకాలంలో కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. కాగా జహీరాబాద్ ఆర్డీవో ఎస్.రాజు, నిమ్జ్ ప్రాజెక్టు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రవీందర్ రెడ్డి, తహసిల్దార్ సంజీవరావు, న్యాల్కల్ తహసీల్దార్ యాసిన్ ఖాన్, న్యాల్కల్ నాయక్ తహ సీల్దార్ రాజిరెడ్డి, ఎంపీడీవో సుధాకర్, ఆర్ఐ రామారావు సభా ప్రాంగణాన్ని పరిశీలిం చారు. ఉదయం కేతకి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు.

ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామా రవి కిరణ్ ఆరోపించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అమలు కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని.. తీరా అధికారంలోకి వచ్చాక హామీలన్నింటినీ విస్మరించిందన్నారు. ఆసరా పింఛన్లు పెంచుతామని, వృద్దులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు ఇస్తా చెప్పి మొఖం చాటేసిందన్నారు.. ఆరు నెలలైనా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతీనెలా సకాలంలో పింఛన్లు వచ్చేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులు పెంచుతామని గొప్పలు చెప్పి ఉన్న పింఛన్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. మే నెలకు సంబంధించిన పింఛన్ డబ్బులు జూన్ 25వ తేదీ దాటినా కూడా పంపిణీ చేయలేదన్నారు. జహీరాబాద్ మున్సి పాల్టీలో వృద్ధాప్య పింఛన్లు 4267, 853 వికలాంగులు, 4480 (వితంతువులు ఒంటరి మహిళలు)లబిదారులు పింఛన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం వదిలేసి ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకొనేందుకు ఆసక్తి చూపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు పై శ్రద్ధ పెట్టాలన్నారు. పెన్షన్ డబ్బులను త్వరగా పంపిణీ చేయని యెడల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నియో జకవర్గం అధ్యక్షుడు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ యాకుబ్ ,పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివప్ప, నాయకులు కనుకుంట్ల శ్రీకాంత్, నరేష్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సమస్యలు పరిష్కరించాలి

- గ్రామ సభలో ఎంపీఓ, ఎంపీడీఓపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామ అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి, ఎంపీఓ దయాకర్ రావు, ఎంపీడీవో ఉమాదేవి పై స్థానిక ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రత్యేక అధికారుల పాలన తూతూమంత్రంగా సాగితున్నదని మండిపడ్డారు. గ్రామ సమస్యలను పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ ఆలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా.. నూతనంగా ఏర్పాటైన వెంచర్లకు అనుమతులు ఇవ్వడంపై ప్రభుత్వ అధికారులను తప్పుబట్టారు. కనీసం ప్రజల అభిప్రాయం సేకరించిన తర్వాత అనుమతులు ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. వెంటనే గ్రామ కంఠంపై రెవెన్యూ సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసేవిధంగా పంచాయతీ నుంచి రెవెన్యూ కార్యాలయాలనికి దరఖాస్తు చేయాలన్నారు. మురికి కాలువలు, తాగునీరు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ నిధులు కేవలం కొందరి స్వలాభాల కోసం ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు. ఆ డబ్బులను గ్రామ అత్యవసర సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురభి కుమార్ గౌడ్, బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు, గ్యారాల మల్లేష్, భిక్షపతి రెడ్డి, సుంకరి శంకర్, సంజీవరెడ్డి, నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
బుధవారం | 26 జూన్ 2024 | www.navatelangana.com

విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మంగళవారం మారక దవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఏఎస్సై జైపాల్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో యువత చెడు దారిన పయనిస్తున్నారని గంజాయి, గుట్కా, పాన్, వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం మారక ద్రవ్యాల నిర్మూలనపై రాత పరీక్ష నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల, పోలీస్ సిబ్బంది సాయిబాబా, వినోద్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ప్రమాణస్వీకారం



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మంగళవారం పార్లమెంట్‌లో ఎంపీ గా ప్రమాణ స్వీకారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఢిల్లీకి వెళ్ళిన మెదక్ నియోజక వర్గం బీజేపీ ఇన్చార్జి, నిజాంపేట్ జడ్పీటిసి పంజ. విజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది. వారితో బీజేపీ సీనియర్ నాయకులు జె. శంకర్ గౌడ్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

కాంగ్రెస్ వల్లే నష్టాలు

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ



నవతెలంగాణ-మెదక్ టౌన్

1974లో రాజకీయ సంక్షోభం కారణంగా ప్రతిపక్షాల ఐక్యమత్యం కరువు తాండవించి ప్రకాష్ నారాయణ ఉద్యమ పిలుపును అణచివేసి ఇందిరాగాంధీ రాచరికపు అలవాట్లకు బానిసరాలై పత్రికా స్వామ్రాజ్యాన్ని అపహస్యం చేసి ఈ దేశంలో ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండాలి అనే ఉద్దేశంతో అర్ధరాత్రి ఎమర్జెన్సీ విధించి పత్రికల కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసి రాజకీయ నాయకులను జైళ్లకు తరలించి ఎమర్జెన్సీ విధించి కాంగ్రెస్ తత్వాన్ని చాటి చెప్పిన ఇందిరాగాంధీని ఈ దేశం ఎప్పటికీ క్షమించదు, అందుకోసం భారతీయ జనతా పార్టీ చీకటి రోజుగా గుర్తు చేస్తూ బ్లాక్ డేగా ప్రతి జూన్ 25వ తేదీన బ్లాక్ డేగా పాటిస్తూ మన భావితరాలకు కాంగ్రెస్ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ద్వారక గార్డెన్స్‌లు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ఓబీసీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్, రాష్ట్ర నాయకుడు రాగి రాములు, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, విట్టలేష్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

డ్రం సీడర్ ద్వారా వేసే వరి పంటకు ఖర్చు తక్కువ ఆదాయం ఎక్కువ

- వ్యవసాయ అధికారి ఝాన్సీ



నవతెలంగాణ-వెల్దుర్తి

డ్రం సీడర్ ద్వారా వేసే వరి పంటకు ఖర్చు తక్కువ, ఆదాయం ఎక్కువ, రైతులు పొందవచ్చని వ్యవసాయ అధికారి ఝాన్సీ అన్నారు. మంగళవారం మండల కేంద్రం చెందిన రైతు తోట నరసింహులు వ్యవసాయ పొలంలో డ్రం సీడర్ ద్వారా వేసే వరి పంటను సందర్శించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నారు, మడి పద్ధతులు, ఎకరాకు 25 నుంచి 30 కేజీల విత్తనం అవసరమవుతుందన్నారు. నార్మల్‌గా పెరగడానికి 30 రోజులు సమయం పడుతుందని తెలిపారు. నారుమడి పెరగడానికి రెండు వేల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని తెలిపారు. వరి నాట్లకు కోసం కూలీలకు ఎకరానికి రూ.5000 నుంచి రూ.6000 వరకు ఖర్చవుతుందన్నారు. అదే డ్రీం సీడర్ ద్వారా వెదజల్లే పద్ధతి ద్వారా వరి సాగు చేయడానికి ఎకరానికి 8 కిలోల నుంచి 10 కిలోల విత్తనం మాత్రమే అవసరం అవుతుందన్నారు. కూలీల ఖర్చు ఉండదని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఒక వ్యక్తి రోజుకు మూడు ఎకరాల వరకు విత్తనం వేసుకోవచ్చు అని సూచించారు. రైతు కుటుంబమే విత్తనం వేసుకోవచ్చు అని తెలుపడం జరిగింది. ఈ పద్ధతి ద్వారా రూ. 6000 నుంచి రూ.8 వేల వరకు ఖర్చు మిగులుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వందన, రైతులు తోట నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన ఎంపీడీవో

- గ్రామాలలో పరిశుభ్రత పాటించాలి: ఎంపీడీవో ఆనంద్



నవతెలంగాణ-చిలిపిచెడ్

గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం నిలకడగా ఉంటుందని ఎంపీడీవో ఆనంద్ అన్నారు. మంగళవారం ఆయన చిట్కుల్, చండూరు గ్రామాలలో పారిశుద్ధ పనులతో పాటు డంపింగ్ యార్డ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, ప్రతి పౌరుడు తన ఇంటి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శరత్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం



నవతెలంగాణ-హవేలిఘనపూర్

బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం రేగోడులోని కేజీబీవీని ఆయన పరిశీలించారు. ముందుగా విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూమును పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత ప్రాథమిక స్థాయిలలో ప్రాథమిక స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా, అందుబాటులో ఉండేలా చేయడమే లక్ష్యమన్నారు. విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రేగోడ్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వైద్యసదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శించవద్దని సిబ్బందికి సూచించారు.

నాణ్యత లేని మల్లన్న సాగర్ కాల్వ పనులు

- ఇసుక లేకుండానే, కంకర దస్తుతో పనులు
- పట్టించుకోని అధికారులు
- పట్టించుకోవాలని మండల ప్రజల వేడుకోలు







నవతెలంగాణ-నిజాంపేట

గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు పనులను రైతుల మేలు కోసం చేపట్టడం జరిగింది. తెలంగాణ రైతులు మూడు పంటలు పండించాలని లక్ష్యంతో ప్రభుత్వము ఈ ప్రాజెక్టును చేపట్టింది. మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి, గ్రామ శివారులో నిర్మిస్తున్న మల్లన్న సాగర్ కాల్వ పనులకు కాంట్రాక్టర్లు పనులను నాణ్యత లేకుండా చేస్తున్నారని మండల ప్రజల ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక, కంకర, సిమెంటు, సమపాళ్లలో కలిపి కాల్వపైన కట్టే బ్రిడ్జిలు మన్నికతో కట్టాలని నిబంధనలు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్లు అవేమీ పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. కేవలం కంకర, డస్టు, తక్కువ సిమెంట్‌తోనే, పనులు చేస్తున్నారని భవిష్యత్తులో అవి కూలిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. గతంలో కూడా అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని ప్రస్తుత ప్రభుత్వమైన అధికారులు స్పందించి వెంటనే నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కబ్జాకు గురవుతున్న నల్లకుంటను పరిశీలించిన అధికారులు





నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో ఇటీవల కొంతమంది నల్లకుంట కబ్జా చేసుకొని సాగు చేస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. సుమారు ఆ కుంట పరిధి నాలుగు ఎకరాల వరకు ఉంటుందని, నల్లకుంట రైతులకు ఎంతోమందికి లాభదాయకంగా ఉండాల్సింది. కానీ కుంటను కబ్జా చేసి అందులో పంటలు పండిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మంగళవారం రుక్మాపూర్ గ్రామంలో ఉన్న నల్లకుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ మమత, డిఈలు మాట్లాడుతూ కుంటలోని మట్టి తీసి అలుగు పారు స్థలంలో కుంట లేవలు మట్టి పోసి అందులో బోరు వేసి పంట సాగు చేస్తున్న వారికి వెంటనే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామన్నారు. కుంటలను కబ్జాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, నల్లకుంట విస్తీర్ణం మూడు ఎకరాల 23 గుంటలు ఉంటుందని, రెవెన్యూ అధికారులు తెల్పి చెప్పారు. ఇదిలా ఉంటే ముదిరాజుల జీవనోపాధికి చేప పిల్లల పెంపకానికి చెరువు కుంటలను వారి జీవనోపాధికి వినియోగించుకుంటున్నారు. ఈ వర్షాకాలంలో కుంటలు నిండితే చేప పిల్లల పెంపకానికి సిద్ధమవుతున్నమని, ఇలా నల్లకుంటను కబ్జా చేసి సాగు చేస్తే మా పరిస్థితి ఏంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు. నల్లకుంటను కబ్జా చేసిన వారికి నోటీసులు జారీచేసి తప్పకుండా చర్యలు తీసుకుంటామని, కబ్జాకు గురైన కుంటను కాపాడుతామని అధికారులు తెలిపారు. ఇక మీదట కుంటల జోలికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి యాదవ్, సర్వేయర్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తం ద్వారా రైతులకు అవగాహన

- మండల వ్యవసాయాధికారి స్వేతాకుమారి





నవతెలంగాణ-కొల్చారం

రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారి ద్వారా మండల కేంద్రం కొల్చారంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి స్వేతాకుమారి ఆధ్వర్యంలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించారు. వానాకాలంలో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ, ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతో పాటు రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. సాగుకు సంబంధించి తొలి దశలో విత్తన, ఎరువులు, పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. అలాగే క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ రైతులకు లబ్ది చేకూతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి రైతు వేదికలో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి జిల్లా వ్యవసాయ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి మెదక్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవిందు, సహాయ వ్యవసాయ సంచాలకులు పుణ్యావతి, మెదక్ వ్యవసాయ సంచాలకులు విజయ నిర్మల, కౌడిపల్లి డివిజన్, మెదక్ డివిజన్ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్



నవతెలంగాణ-మెదక్ టౌన్

ఉద్యోగులు అన్ని రకాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అదే క్రమంలో మెదక్ జిల్లా అభివృద్ధిని కాంక్షించాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగులు గత మూడు సంవత్సరాలుగా ఆర్థిక, ఆర్థికేతర అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించే బాధ్యత నూతన ప్రభుత్వంపై ఉందని, ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికలలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న మూడు విడుదల కరువు భత్యం నూతన ప్రభుత్వంలో ఒక కరువు భత్యం మొత్తం నాలుగు విడుదల కరువు బత్యం విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ ప్రకటించాలని, శరతులతో కారుణ్య నియామకాలు పొందిన టైపిస్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో చేర్చాలని, నీటిపారుదల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయము చీఫ్ ఇంజనీర్ సంగారెడ్డి కార్యాలయానికి మార్చాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాకు తరలించిన ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటివ్ కార్యాలయాన్ని తిరిగి వెనక్కి తీసుకురావాలని తదితర డిమాండ్లపై కార్యవర్గ సమావేశంలో తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదింప చేశారు. ఉద్యోగుల సమస్యలతో పాటు మెదక్ జిల్లా ప్రజల సంక్షేమంలో మమేకమై వారి ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా సమస్యలు కూడా తమ బాధ్యతగా భావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఏకైక సంఘం టీఎన్జీవో అని, సంఘ గౌరవాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మినీకి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, కోశాధికారి మాణిక్యాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మంగ మనోహర్, ఎండి ఫజులుద్దీన్, కోటి రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు చిరంజీవాచార్యులు, పంపరి శివాజీ, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు దోమ మరియ, మెదక్, ఏడుపాయల వనదుర్గ, నర్సాపూర్, చేగుంట, రామాయంపేట యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు ఆరేళ్ల రామా గౌడ్, సూర్య శ్రీనివాస్, కె శేషాచారి, కె అశోక్ రెడ్డి, నిఖిల్ శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఫోరం కార్యదర్శి శ్రీ హర్ష, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్, సరస్వతి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

26న ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్

నవతెలంగాణ-తూప్రాన్



26న ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త అందులో భాగంగా తూప్రాన్ మండలంలోని పలు విద్యాసంస్థలను మూసివేయాలని, ఏబీవీపీ మండల కన్వీనర్ శరత్ కుమార్, నాయకులు శంకర్‌లు తెలిపారు. పాఠశాలల్లో అత్యధిక ఫీజు వసూలు చేయడం పాఠశాలలు తెరచి 15 రోజులు గడిచినా పట్టించుకోవడం లేదు. పుస్తకాలు అమ్ముతున్నా నిర్లక్ష్యం వహిస్తున్నారు. విద్యార్థులకు కనీస వసతుల కల్పించడం లేదని ఏబీవీపీ పిలుపు మేరకు విద్యాసంస్థలను బందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం తూప్రాన్‌లోని అన్ని పాఠశాలలు, కళాశాలలు యాజమాన్యాలు ఏబివిపి సోషల్ మీడియా కన్వీనర్ సావంత్ వినయ్ కుమార్ బంద్ పాటించాలని తెలిపారు.

కేజీవిల్ ట్రాక్టర్ రోడ్లపై తిరిగితే కేసు నమోదు చేస్తాం

నవతెలంగాణ-వెల్దుర్తి



కేజీవిల్‌తో ట్రాక్టర్ రోడ్డుపై తిరిగితే కేసు నమోదు చేస్తామని వెల్దుర్తి ఎస్ఐ నవత గౌడ్ హెచ్చరించారు. గత రెండు రోజుల క్రితం కేజీవిల్‌తో రోడ్డుపైకి వచ్చినా రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్లో ఉంచి డ్రైవర్లను బైండోవర్ చేసినట్లు మంగళవారం ఆమె తెలిపారు. రెండు ట్రాక్టర్ల డ్రైవర్లపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. కేజీవిల్ ట్రాక్టర్ రోడ్డు మీదికి వస్తే ప్రజలకు ఉపయోగపడే రహదారి ధ్వంసం అవుతుంన్నారు. యావత్ ప్రజానీకానికి అనుగుణంగా ఉండే రోడ్డును కేజీవిల్ ద్వారా ధ్వంసం చేస్తే ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దేశ చరిత్రలో ఎమర్జెన్సీ మాయని మచ్చ



నవతెలంగాణ-సంగారెడ్డి : దేశ చరిత్రలో ఎమర్జెనీ మాయని మచ్చలాంటిదని బీజేపీ జిల్లా అధ్యక్షులు గోదావరిఅంజిరెడ్డి అన్నారు. మంగళవారం ఎమర్జె న్సీకి వ్యతిరేకంగా సంగారెడ్డి బీజేపీ కార్యాలయంలో నిరసన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం గౌవరానికి అంకితమైన వాళ్లు, ప్రజాస్వామ్య సాంప్రదాయాలపై విశ్వాసం ఉన్న వాళ్లకు జూన్ 25న మరుపురాని రోజని గుర్తు చేశారు. కాంగ్రెస్ భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి దేశాన్ని జైలుగా మార్చిన రోజన్నారు. ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా అణచివేసి చీకటి రోజుల్లోకి దేశాన్ని తీసుకెళ్లిన ఎమర్జెనీకి 50 ఏళ్ల పూర్తి కావస్తుందన్నారు. ఆ చీకటి రోజుల్ని భారత దేశ నవతరం ఎప్పటికీ మర్చిపోదన్నారు. ఈ సభలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్లు 5వ తేదీ లోపు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-పట్‌పల్లి



వికలాంగులకు మంజూరైన పెన్షన్ నిధులను ప్రతీనెలా 5వ తేదీలోపు పంపిణీ చేయాలని అందోల్ డివిజన్ ప్రెసిడెంట్ సుభాష్, మండల వికలాంగుల అధ్యక్షుడు శ్రీని వాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీనెలా 15వ తేదీ దాటిన తర్వాతనే పింఛన్ నిధులను విడుదల చేస్తుండడంతో.. వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వికలాంగుల కుటుంబాల్లో రైతు క్రాప్ లోను రెన్యువల్ పేరిట.. బ్యాంకు అధికారులు పెన్షన్ డబ్బు లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వికలాం గులను ఇబ్బంది పెట్టిన గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్ర మం లో ఆయా గ్రామాల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో అవివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-వర్గల్ : మండలంలోని నెంటూర్ గ్రామంలో అవివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొక్కొండ గ్రామానికి చెందిన నర్సింలు,మాధవి దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు, పెద్ద కుమార్తెకు వివాహం జరిగింది. చిన్న కుమార్తె మహేశ్వరి (22) గత కొద్ది రోజులుగా నూజివీడు సీడ్స్ కంపెనీలో పనిచేస్తుంది. పనిచేసే ప్రదేశంలో విజయ్ కుమార్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. మహేశ్వరి నెంటూర్‌లోని వారి అక్క వాళ్ళ ఇంటి వద్ద ఉన్నది. మృతురాలి సోదరి ఫోన్‌కి విజయ్ కుమార్, మహేశ్వరి కలిసి దిగిన ఫోటోలను పంపాడు. ఈ విషయంపై మృతురాలి సోదరి భర్త విజయ్ కుమార్ భావన అడగగా తాను అడిగి చెబుతానని సమాధానం ఇచ్చాడు. మహేశ్వరి సుమారుగా ఉదయం 10 గంటల సమయంలో నెంటూర్ గ్రామంలోని వారి సోదరి ఇంట్లో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మహేశ్వరి మరణించినట్లు గుర్తించిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందజేశారు. విజయ్ కుమార్ తమ కూతురిని వేధించడం వల్లనే తమ కుమార్తె మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తల్లి మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గౌరారం ఎస్సై శివకుమార్ తెలిపారు.

యథేచ్ఛగా కార్పొరేట్ విద్యాసంస్థలకు దోపిడి

యాజమాన్యాలకు కొమ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులు

నవతెలంగాణ-సిద్దిపేట : కార్పొరేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు కొమ్ము కాస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్‌లు ఆరోపించారు. అధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు పరస్పర ఒప్పందాలతో వ్యాపారాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారన్నారు. కాసులకు కక్కుర్తి పడి విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక బుక్‌స్టాల్‌లో ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రైవేట్ పాఠశాలల పుస్తకాలు అమ్ముతూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారన్నారు. తాము చెప్పిన బుక్ డిపోలోనే బుక్స్ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అధికారులు ముడుపులు తీసుకోవడం వల్లనే లక్షలల్లో డొనేషన్ ఫీజులు తీసుకుంటున్నా నోరు మెదపడం లేదని ఆరోపించారు. కావున జిల్లా కలెక్టర్ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు..

నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్:
మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకుని త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి రెసిడెన్షియల్ స్కూల్, ఏన్సాన్‌పల్లి రెసిడెన్షియల్ స్కూల్, వికాస్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు, దాని నివారణ మార్గాల పైన వ్యాసరచన పోటీలు డ్రైవింగ్ ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగిందని త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపారు. మొత్తం 300 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చినవారికి సర్టిఫికెట్లను నేడు అందజేయడం జరుగుతుందన్నారు. పోటీల నిర్వహణలో పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిల్వ ఉంచిన ఇసుక వేలం పాట



నవ తెలంగాణ - మిరుదొడ్డి
ఇసుకను అక్రమంగా నిల్వచేసిన ఇసుకను ఇటీవల పోలీసులు స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులు అప్పగించారు. అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంపులను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు వేలం పాట నిర్వహించారు. మిరుదొడ్డి తహసీల్దార్ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఇసుక డంపులను వేలంపాట నిర్వహించడంతో వేలంపాటలో ఇసుకను దక్కించుకోవడానికి పలువురు ఆసక్తిని కనబరిచారు. మండల కేంద్రంలో నిల్వ ఉన్న రెండు డంపులను రెవెన్యూ అధికారులు వేలంపాట వేయడంతో ఐదుగురు వేలంపాటలో పాల్గొన్నారు. సుమారు 28 ట్రాక్టర్ల ఇసుకను వేలంపాటలో రూ. 58 వేలకు గ్రామానికి చెందిన సంజీవరెడ్డి దక్కించుకున్నారు. ఇసుకను తీసుకున్న సంజీవరెడ్డికి సగం డబ్బులు వెంటనే చెల్లించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజ్ కుమార్, కొండల్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-మర్కుక్
రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే మంగళవారం అవగహన కార్యక్రమాన్ని మర్కుక్ రైతువేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా వానాకాలంలో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ, ఎరువుల,పురుగుమందుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతోపాటు, రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ముఖ్యంగా ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన,ఎరువులు,పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే ప్రథమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో, ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ రైతులకు లబ్ధి చేకూతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రతి రైతు వేదికలో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు,మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఆదేశించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ , మండల వ్యవసాయ అధికారులు టి నాగేందర్ రెడ్డి, వసంత రావు, శేష శయన, ప్రగతి ములుగు వ్యవసాయ డివిజన్ చెందిన రైతులు మరియు వ్యవసాయ విస్తీర్ణాధికారులు,తదితరులున్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- జగదేవ్‌పూర్



జగదేవ్‌పూర్ మండలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ పాఠశాలలో 2006 - 07 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నాటి గురువులు సంజీవరెడ్డి, పాపిరెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు అప్యాయతతో పలకరించిడం సంతోషంగా ఉందన్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని, పూర్వ విద్యార్థులు కలవడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు నాటి విద్యార్థులకు సమాజం కోసం, సేవా భావాన్ని అలవర్చుకొని పదిమందికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ సమ్మేళనంలో పనుగట్ల గణేష్, పరమేష్, దాసు, నవీన్, అశోక్, తుకారం,యాదగిరి, ప్రభాకర్, హరీష్, శిరీష, విజయ, మమత , జహంగీర్, శ్రీశైలం ఉన్నారు.

విద్యార్థులకు ఆసరాగా నిల్చిన ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం నాగపురి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్‌లో 6 వ తరగతిలోకి కొత్తగా చేరిన 21 మంది విద్యార్థులకు అదే పాఠశాల ఉపా ధ్యాయుడు ఆసర గా నిలిచారు. అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయుడు, సంఘ సేవకులు అందె విజయ్ కుమార్ మంగళవారం విద్యార్థులకు నోట్ బుక్స్‌ను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలికట్టె ఐలయ్య చేతుల మీదుగా విజయ్ కుమార్ విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశాల, పద్మ,యాదగిరి, స్వర్ణకుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీకి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-చేర్యాల
భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఎంపీగా ప్రమాణ స్వీకారం సందర్భంగా మంగళవారం చేర్యాల మండల కాంగ్రెస్ నాయకు లు,కార్యకర్తలు ఢిల్లీ వెళ్లి కిరణ్ కుమార్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో చేర్యాల మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఉడుముల బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, వీరన్నపేట మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి,మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ. కాజా, కాంగ్రెస్ నాయకులు తాటిపాముల పరశురాములు, ఎలుగల రాజు, ఎండి. ఖలీల్ పాషా, కీసర నర్సింహులు తదితరులున్నారు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మర్కుక్
మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన చాట్లపల్లి బొమ్మని నర్సమ్మ(70)సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం ఈ విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డిలు రూ.6 వేలు ఆర్థిక సహాయం అందజేసి,మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. చేబర్తి మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,మాజీ ఉపసర్పంచ్ ,వార్డు సభ్యులు గాలేష్ తదితరులున్నారు..

మర్కుక్ ఎస్ఐకి ముత్యాల తలంబ్రాల అందజేత



నవతెలంగాణ-మర్కుక్
భద్రాచలం దేవస్థాన కళ్యాణ ముత్యాల తలంబ్రాలను శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక,అధ్యక్షులు రామకోటి రామరాజు మంగళవారం మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ భద్రాచలం ముత్యాల తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. భద్రాచలం నుండి తీసుకొచ్చి మాకు అందజేయడం మమ్మల్ని కూడా శ్రీరాముని సేవలో తరించే భాగ్యాన్ని కలగజేసిన రామకోటి రామరాజుకు ధన్యవాదాలు తెలియజేశారు.. మరెన్నో అద్భుత కార్యక్రమాలు నిర్వహించాలని రామకోటి రామరాజును కోరి,శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ పోలీసులు తదితరులున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక దృష్టి



నవతెలంగాణ -గజ్వేల్
సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టినట్లు హెల్త్ అధికారులు దేవసాని వాసుదేవ్, నాగరాజు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని మురికి కాలువలను శుభ్రం చేస్తున్నామన్నారు. ప్రజలు సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి చుట్టూ మురికి నీరు నిలవకుండా చూసుకోవాలని,దోమలు,ఈగలు వాలుతాయని వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఫీల్డ్ వర్కర్ రాణి, సుల్తానా ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వర్షాలు లేకపాయే..పత్తి పాడైపాయే

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ -గజ్వేల్
అన్ని పంటల కంటే పత్తి పెడితే దిగుబడులు పోను ఎంతోకొంత మిగుతాయనే ఆశతో ఉంటే వర్షాలు మాత్రం పడడం లేదని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి అన్నారు. మంగళవారం భూమిని చదను చేస్తున్న రైతులతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. దుక్కిదున్ని పొలంలో విత్తనాలేస్తే తీరా వేసిన తర్వాత వర్షాలు రాక ఆకాశం వైపు చూస్తూ రైతు ఆవేదన చెందుతున్న పరిస్థితి ఉందన్నారు. జిల్లాలో 1.80 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేసి విత్తనాలు నాటితే ఇప్పటి వరకు 100 మిమీ కు పైగా వర్షం పడాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 54 మిమీ మాత్రమే వర్షం నమోదైనట్లు ఆయన తెలిపారు. సగం వానకాలం మాత్రమే అయింది. వర్షాలు పడుతయనే అశతో వేసిన విత్తనాలు సరిగ్గా మొలువక పత్తి మొలక దశలోనే ఉండడంతో రైతు ఆవేదన కావల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రైతులకు వ్యవసాయ అధికారులు సూచనలు,సలహాలు ఇస్తే కొంతమెరకైన రైతులు నష్టపోయే పరిస్థితి ఉండదన్నారు. ఒక వైపు వ్యవసాయ అధికారుల ఎక్కువ తేమలో విత్తనాలు నాటలంటున్నారు. కాని క్షేత్ర స్థాయిలో రైతుల దరిచేరనందున ఇప్పుడు రైతులు దాదాపు ఎకరానికి ఇప్పటి వరకు 2 ప్యాకెట్ల పత్తి విత్తనాలు రూ.1700, పత్తి పెట్టడానికి రెండు కూళ్ళు రూ.800, దున్నకానికి రూ.5వేలు,ఇప్పటికి రైతు రూ.7500 నష్టంతో ఈ ఆర్థిక సంవత్సరంలో రైతులు ఖర్చు చేస్తున్నారన్నారు.

దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు తరలిరండి

- కురుమ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ



నవతెలంగాణ-చేర్యాల
జనగామ పట్టణంలోని కళ్లెం రోడ్డు కమాన్ పక్కన జూలై 4వ తేదిన నిర్వహించనున్న దొడ్డికొమురయ్య విఘగ్రహవిష్కరణకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కురుమ సంఘం జనగామ పట్టణ అధ్యక్షులు మోటే శ్రీశైలం కోరారు. ఈ మేరకు విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను చేర్యాలలోని బీరప్ప దేవాలయం వద్ద మంగళవారం కురుమ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జనగామ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కంచె రాములు హాజరుకానున్నట్లు శ్రీశైలం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు జూకంటి శ్రీశైలం, దయ్యాల శ్రీనివాస్, యేంద్రు వైకుంఠం, కర్రె రాములు, చేర్యాల ప్రాంత కురుమ సంఘం నాయకులు శెవల్ల రాజయ్య, అందె బీరయ్య, అందె నానిబాబు, అందె అశోక్, కామల్ల అనిల్, జంగిలి యాదగిరి, ఈరి భూమయ్య, శెట్టే ఓజయ్య, నంగి కనకయ్య, ఎగుర్ల ఎల్లయ్య, కర్రె రవి, బండారి అంజయ్య, బండారి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

వ్యాస రచన,ఉపన్యాస పోటీలు నిర్వహించిన పోలీసులు



నవతెలంగాణ -నంగునూరు
మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మంగళవారం రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించామని ఎస్సై యు.బాస్కర్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఆదేశానుసారంగా విద్యార్థులకు అవగాహన కల్పించామని చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలపైన వ్యాసరచన పోటీలు,ఉపన్యాస పోటీలు నిర్వహించారు. దాదాపు 200 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ చూపిన వారికి మొదటి,రెండోవ,మూడో బహుమతులు త్వరలో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామస్వామిగౌడ్,ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి,తిరుపతి,కన్యాలాల్,హెడ్ కానిస్టేబుల్ యాదవ రెడ్డి,కానిస్టేబుల్ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ర్యాలీ



నవతెలంగాణ- గజ్వేల్
గజ్వేల్ మండలం అనంతరావు పల్లి గ్రామపంచాయతీ రికార్డుల్లో 2023 ఏప్రియల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి హామీ పనులను సోషల్ ఆడిట్ అధికారులు మంగళవారం గ్రామంలో సామాజిక తనిఖీ ర్యాలీని నిర్వహించారు. ఈ నెల 22,24 తేదీల రోజుల్లో తనిఖీలు నిర్వహించి మంగళవారం అనంతరావుపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్పీ పర్సన్ జీవన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులపై కూలీలకు అవగాహన కల్పించినట్లు,ఉపాధి హామీ కూలీ పనులు చేస్తున్న వారి సమస్యలు తెలుసుకుని,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ రిసోర్స్ పర్సన్ సింహాద్రి, కరుణాకర్, పూజిత తదితరులు కూలీలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి,సెక్రెటరీ ఈజీఎస్ వర్కర్స్ పెరిక శ్రీకాంత్,రజనీకాంత్, స్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది యాదగిరి, డి కిష్టయ్య,ఉపాధి హామీ గ్రూపులో మెట్లు కూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోటుపుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-మర్కుక్
మండలంలోని ఇప్పుల గూడెం ప్రాథమిక పాఠశాలలో బై ఆర్య వైశ్య సేవా సమితి అనంతలక్ష్మీ చారిటబుల్ ట్రస్టు, బోరబండ, హైదరాబాద్ వారి సహాయంతో విద్యార్థిని,విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్ళు,వాటర్ బాటిల్స్, కంపాక్స్ బాక్సీ, బిస్కట్ పాకెట్లు దాదాపు రూ.10వేలు విలువ చేసే వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఉదమభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహాయం చేయడం పట్ల ట్రస్టు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శంకర్‌రెడ్డి,పాఠశాల హెచ్ఎం బాలకిషన్,ఉపాధ్యాములు శ్రీనివాస్, ట్రస్టు దాతలు వల్లం శ్రీనివాస్ గుప్తా, పబ్బ రవి గుప్తా, రావు గుప్తా,గంప భూమేష్ గుప్తా, చంద్రశేఖర్ గుప్తా ,తదితరులున్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనుల పర్యవేక్షణ



నవతెలంగాణ- గజ్వేల్
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 18వ వార్డులో మంగళవారం పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ పనులను, అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి గుప్త పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సీసీ రోడ్డులో నాణ్యత పాటించాలని అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విషయంలో తగు సూచనలు, సలహాలు చేసి పనులు నాణ్యతగా చేయాలని ఆయన సూచించారు. పనులు వేగవంతం చేయాలని సీసీ రోడ్ల నాణ్యతను,నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. మున్సిపల్‌లోని వార్డులల్లో సీసీ రోడ్లను వేయడానికి కొత్త ప్రభుత్వం నిధులు ఇవ్వాలని, గత ప్రభుత్వంలో కొంతవరకు సీసీ రోడ్లును పూర్తి చేసినట్లు అదేవిధంగా అండర్ డ్రైనేజీ మిగిలి ఉన్నాయని, అండర్ డ్రైనేజ్ పనులకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. పరిశీలించిన వారిలో మున్సిపల్ ఏయి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్ తదితరులు ఉన్నారు.

కష్టపడ్డ వారికి నామినేటెడ్ పదవులు కేటాయించాలి

- పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు.



నవతెలంగాణ -గజ్వేల్
గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇచ్చి భర్తీ చేయాలని ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డికి పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, పీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం గాంధీభవన్‌లో నరేందర్ రెడ్డి కి గజ్వేల్ పరిస్థితులను వివరించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు మాట్లాడుతూ నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల నామినేటెడ్ పదవులు,దేవస్థానం కమిటీ నియమకంపై చర్చించినట్లు, పార్టీ బలోపేతానికి మొదటి నుండి కష్టపడుతున్న కార్యకర్తలకు, నాయకులకు సముచిత స్థానం కల్పించాలని కోరినట్లు,గజ్వేల్ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్ రావు, గజ్వేల్ మండలం పార్టీ అధ్యక్షులు మద్దూరి మల్లారెడ్డి, ములుగు మండల అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, యువజన కాంగ్రెస్ నాయకులు కృపానందం, వర్గల్ మండలం అధ్యక్షులు అనిల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయకుమార్, రాచకొండ ప్రశాంత్,నాయకులు రవీందర్,రాజు, భాస్కర్, సయ్యద్ బాబా, నాయిని తిరుపతి, రామలింగారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పరామర్శ



నవతెలంగాణ- గజ్వేల్
గజ్వేల్ మండలం మక్త మాసన్‌పల్లి గ్రామానికి చెందిన తండ్రి షేక్ సిరాజ్ , కూతురు రేష్మ ఇటీవల రాత్రి బావిలో పడి మృతి చెందారని కుటుంబ సభ్యులు తమ దృష్టికి తెచ్చినట్టు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయం తెలుసుకొని మంగళవారం..ఇంట్లో తండ్రి, కుమార్తెకు మధ్య చిన్న గొడవలు సంభవించి కుమార్తె బావిలో దూకగా వెంటనే తండ్రి దూకి రక్షించబోయి ఇద్దరు కూడా నీటిలో మునిగి చనిపోయినట్లు,మృతునికి ముగ్గురు కుమార్తెలు ఉండగా ఇద్దరు వివాహం అయినట్లు,ఒక కుమారుడు ఉండగా రేష్మ చిన్న కుమార్తె, కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. వారు నిరుపేద కుటుంబం కావడంతో వారికి భరోస ఇవ్వడం కోసం కుటుంబాన్ని పరామర్శించారు. సంఘటన పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ మృతుని భార్య జరినాకు ఆర్థిక సహాయం అందించామన్నారు. ఈ సందర్భంగా వారి వెంట మాజీ సర్పంచ్ రజిత వెంకటేష్,మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్, మైనారిటీ మండల అధ్యక్షుడు మోహిన్,మజ్జు,మునిర్,యాదగిరి తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీలలో నీటికొరతను తీర్చాలి

- ఇబ్బంది పడుతున్న పంచాయతీ కార్యదర్శులు
- సఫాయి కార్మికులకు జీతాలు లేవు
- నిధులు మంజూరు చేయాలని ఎంపీడీఓకి వినతి పత్రం



నవ తెలంగాణ- మిరుదొడ్డి
గ్రామపంచాయతీలలో నిధులు లేకపోవడంతో నిర్వహణ భారంగా మారిందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. మిరుదొడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గణేష్ రెడ్డికి పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రాన్ని అందజేశారు. గత కొన్ని నెలలుగా గ్రామపంచాయతీకి రావాల్సిన రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో గ్రామపంచాయతీలోని కార్మికులకు జీతాలు,ట్రాక్టర్ల నిర్వహణ,విద్యుత్ బిల్లులు,పారిశుధ్య పనులు చేపట్టలేకపోతున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫహీమ్, రవీందర్ ,అశోక్ ,ఉషారాణి ,తులసి పలువురు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- వన్ టౌన్ సీఐ లక్ష్మీ బాబు



నవ తెలంగాణ - సిద్దిపేట
మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని వన్ టౌన సీఐ లక్ష్మీ బాబు సూచించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం ప్రభుత్వ జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానిస కావద్దని, చాలా ప్రమాదమని అవగాహన కల్పించారు. ఈ పోటీలలో ఫస్ట్,సెకండ్,థర్డ్ వచ్చినవారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికలు

నవ తెలంగాణ - సిద్దిపేట
సిద్దిపేట జిల్లాలో జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతి అడ్మిషన్స్ కొరకు ఈ నెల 29న ఎంపికలు జరుగుతాయని జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి నాగేందర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో ఉదయం 8గం.30ని. నుంచి సెలెక్షన్స్ నిర్వహించబడుతాయని తెలిపారు. జిల్లాలోని మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ నెల 29 న జిల్లా స్థాయిలో నిర్వహించే సెలెక్షన్‌లను వినియోగించుకోవాలని కోరారు.

వాహనాల చోరీలో నిందితుడికి రిమాండ్



నవ తెలంగాణ - దుబ్బాక

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో ఓ నిందితుడిని దుబ్బాక పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు.మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ పీ.శ్రీనివాస్ వివరాలు ప్రకారం దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేటకు చెందిన శ్రీకాంత్ ఈ నెల 21న చీకోడ్ బాబా ఆశ్రమం వద్ద నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లాడని సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించడం జరిగింది.నిందితున్ని పట్టుకొని విచారించగా చీకోడ్‌లో ద్విచక్ర వాహనంతో పాటు సిద్దిపేటలోనూ బైకులను దొంగిలించానని ఒప్పుకోవడం జరిగిందన్నారు.శ్రీకాంత్ గతంలో భూంపల్లి,దుబ్బాక పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సెంట్రింగ్ సామాగ్రిని,కిరాణా దుకాణాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు సీఐ వెల్లడించారు.నిందితుడి నుండి 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు.సీఐ వెంట ఎస్ఐ వీ.గంగరాజు,హెడ్ కానిస్టేబుల్ హరిసింగ్,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్ అధికారి ప్రతినిధుల నియామకం



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ అధికార ప్రతినిధులుగా ఐలేని మల్లికార్జున్ రెడ్డి , సుద్దాల చంద్రయ్య మంగళ వారం పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో నియమించిన అధికార ప్రతినిధి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

ముగిసిన పాలిటెక్నిక్ సర్టిఫికెట్‌ల పరిశీలన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి విడత ఇంజినీరింగ్ ప్రవేశం కోసం మంగళవారం సర్టిఫికెట్‌ల ప్రక్రియ ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్,కోఆర్డినేటర్ జి. సూర్యనారాయణ తెలిపారు.చివరి రోజున 87 మంది సర్టిఫికేట్‌లను పరిశీలించారు. నితిన్ పవార్, శ్రీనివాస్, రాజు, సంధ్యా రాణి, రాజమౌళి, శ్రీనివాస్ కవిత, జ్యోతి, స్వామి,బాలమణి పాల్గొన్నారు.

ఇసుక వేలం

నవతెలంగాణ-మద్దూరు: దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన 150 ట్రిప్పుల ఇసుకను ఈనెల 27వ తేదిన ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో ఇసుక వేలం వేయనున్నట్లు తహసీల్దార్ శ్యామ్,మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనేవారు. రూ.5వేలు డిపాజిట్ చేయాలని అధిక ధర పాడిన వ్యక్తులకు ఇసుకను అప్పగిస్తున్నామని ఆయన తెలిపారు. అధిక ధర పాడిన వ్యక్తికి వేలం అయినా పిమ్మట రిలీజ్ ఉత్తర్వులు ఇవ్వబడును. ఒకవేళ వేలంపాటలో మొత్తం రూపాయలు నిర్ణిత గడువులోపు చెల్లించని యెడల డిపాజిట్ మొత్తం జప్తు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇసుక అవసరం ఉన్న వ్యక్తులు వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

సైబర్ నేరాలు,డ్రగ్స్ నియంత్రణపై అవగాహన



నవ తెలంగాణ- దుబ్బాక

సైబర్ నేరాలు,డ్రగ్స్ నియంత్రణపై చిన్ననాటి నుంచే అవగాహన పెంపొం దించుకోవాలని,వాటి వల్ల కలిగే దుష్పరిణామాల గురించి తమ తల్లిదండ్రులకు వివరించాలని దుబ్బాక సీఐ పీ.శ్రీనివాస్ అన్నారు.మొబైల్ ఫోన్లలో అనవసర లింక్స్ ఓపెన్ చేయవద్దని తద్వారా బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బులు సైబర్ నేరగాళ్ల చేతుల్లో తస్కరణకు గురవుతాయని పేర్కొన్నారు.మంగళవారం అక్బరుపేట భూంపల్లి మండలంలోని పోతారెడ్డిపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు,వాటి నియంత్రణ,సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించడం వంటి పలు అంశాలపై దుబ్బాక సీఐ శ్రీనివాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.భూంపల్లి ఏఎస్ఐ బాల మల్లయ్య,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,పోలీసు సిబ్బంది రాజిరెడ్డి, గణేష్,జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి,ఉపాధ్యాయులు మల్లేశం,బిక్షపతి,బాలకిషన్,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లత పలువురు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-చేర్యాల

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నందున మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, కౌన్సిలర్లు ముస్త్యాల యాదగిరి,ఆడెపు నరేందర్, తుమ్మలపల్లి సంజీవులు, కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, దాసరి శ్రీకాంత్, పోతుగంటి ప్రసాద్, సనాది భాస్కర్,అంబాల బుచ్చిరాములు, ఐత శ్రీనివాస్, నాగుల వెంకటేశం,కాటం శ్రీనివాస్, జిల్లా రాజేశం, తడ్క లింగం తదితరులు పాల్గొన్నారు.

ఇంచార్జీ ఎఈఓకు సన్మానం..



నవతెలంగాణ-బెజ్జంకి

ఇంచార్జీ ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన యాదవారెడ్డిని మంగళవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం వద్ద మండలంలోని ఉపాధ్యాయ సంఘాల అధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అయా పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు,గోపి కృష్ణ, ఎస్టీయూ,డీటీఎఫ్,పీఆర్టీయూ,యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వడ్లకొండ శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్,నారోజు శంకరాచారి, రామంచ రవీందర్,తప్పెట ఓదయ్య,బోనాల రాజేందర్,నాగయ్య, మల్లారెడ్డి,మాలతి, నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు రజనిష్,భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళిత బాలుడి పై దాడి నిందితులను శిక్షించాలి



నవ తెలంగాణ - మిరుదొడ్డి

దళిత బాలుడిపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కెసారం గ్రామానికి చెందిన దళిత మైనర్ బాలుడు యాదగిరి అదే గ్రామానికి చెందిన మదుసూదన్ రెడ్డి ఇంటి ముందు వున్న దానిమ్మ చెట్టుకు పండ్లు తెంపుకొవడాన్ని జీర్ణించుకొలేక బాలుడిని పట్టుకొని తాళ్ళతో కట్టెసి హింసించారన్నారు.బాధిత కుటుంబం వందకు ఫోన్ చెసిన పొలుసులు స్పందచలేదన్నారు.అదివారం పిర్యాదు చెసిన పొలీసులు కేసు నమోదు చెయకుండా నిర్లక్ష్యం వహించడం సిగ్గుచెటన్నారు.దళిత సంఘాల ఆందోళనతో నిందితుల పై ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చెయక తప్పలెదన్నారు.నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాలల కమిషన్, ఎస్సీ,ఎస్టీ కమిషన్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని శంకర్ డిమాండ్ చేశారు.

రుణమాఫీ పై రైతుల అభిప్రాయ సేకరణ



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపట్టిన రైతుల అభిప్రాయ సేకరణ మేరకు మంగళవారం హుస్నాబాద్ రైతు వేదికలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రుణమాఫీ, రైతుబంధు ఎన్ని ఎకరాలకు ఇవ్వాలనే అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, మున్సిపల్ కౌన్సిలర్స్ పున్నసది లావణ్య, వల్లపు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరుగు కృష్ణస్వామి సహదేవు, రైతులు తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



- జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి డాక్టర్లని ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సిద్దిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రిలోని అన్ని వైద్యవిబాగాల రూములను, సంభంధిత వైద్యసంభందిత వైద్యపరికరాలను పరిశీలించి వాటిపనితీరును అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న వైద్యాసేవలపై ఆరాతీయగా, డాక్టర్స్ టైంకు వచ్చి చూస్తున్నారని, అవసరమైన మందులను ఉచితంగా అందిస్తున్నారని రోగులు తెలిపారు. ఈ ఆసుపత్రిలో అన్ని రకాల అత్యాధునిక వైద్య సేవలు ఉచితంగా పేద ప్రజలకు అందిస్తున్నందున, ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రజలు ఈ ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రసూతి వార్డ్ ని పరిశీలించి, రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నారని, వాటిలో ఎన్ని సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలుసుకొని, సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు. లేబర్ రూంలో ప్రసవాలు చేయడానికి స్పెషల్ బర్త్ చైర్ కావాలని వైద్యులు కోరగా ఏర్పాటు చేస్తానని కలెక్టర్ అన్నారు. టాయిలెట్స్‌ను పరిశీలించి ఆస్పత్రిలో ఎంతమంది సానిటేషన్ వర్కర్లు పనిచేస్తున్నారని అడిగారు. ఆస్పత్రిలో వైద్యంతో పాటు సానిటేషన్ కూడా చాలా ముఖ్యమని, సానిటేషన్ కార్యక్రమాలు రెగ్యులర్‌గా నిర్వహించి ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ నిర్వాహకులను ఆదేశించారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హాబ్‌ను పరిశీలించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఇందులో అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నందున నిర్ణీత సమయంలోగా రక్తపరీక్షలు నిర్వహించి ఫలితాలను అందించాలని అన్నారు. ఆరోగ్యశ్రీ కౌంటర్ ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని, రోగుల సహాయకుల విశ్రాంతి గది పరిసరాలలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని విభాగాల్లో డాక్టర్లు, నర్సులు , ఇతర సిబ్బంది ఆసుపత్రిలో మీ విధులు సక్రమంగా నిర్వహించాలని, రోగులకు అందించే వైద్య సేవల కోరకు ఎలాంటి సదుపాయాలైన కల్పిస్తానని అన్నారు. ఏ ఒక్క రోగికి సైతం ఇబ్బంది కలగకుండా వైద్య సేవలు అందించాలని డాక్టర్స్‌ను,ఆసుపత్రి సూపరింటిండెంట్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషోర్ కూమార్, ఆర్ఎం. సదానందం, ఆయా విభాగాల డాక్టర్లు తదితరులు ఉన్నారు.

గంజాయి కాల్చివేత



- సిద్దిపేట పోలీస్ కమిషనర్ డా.అనురాధ

నవతెలంగాణ - చిన్నకోడూరు

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో 2023-24 సంవత్సరాలలో నమోదైన 14 కేసులలో పట్టుబడిన దాదాపు 349 కిలోల గంజాయిని చిన్నకోడూరు మండల పరిధిలోని మాచాపూర్ గ్రామ శివారులోని ధర్మ అండ్ కంపెనీ బయో మెడికల్ వెస్టేజ్ ప్రాసెసింగ్ యూనిట్ ఇన్సులేటర్ లో సీపీ ఆధ్వర్యంలో కాల్చివేసారు. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధశర్మ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా లో ప్రత్యేకంగా డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక డాగ్స్‌తో బ్లాక్ స్పాట్స్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని,అలాగే ఆన్లైన్ పార్సిల్ తదితర అంశాలపై తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ మల్లారెడ్డి, సిద్దిపేట ఏసీపీ మధు, సీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఉపేందర్, శ్రీను, విద్యాసాగర్, శ్రీను, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, ఎస్ఐలు భాస్కర్ రెడ్డి, మహేష్, తిరుపతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ -నంగునూరు

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ క్లినిక్‌కు వచ్చిన మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని సూచించారు .30 సంవత్సరాల వయసు పైబడిన మహిళలకు ,ఎన్సీడీ స్క్రీనింగ్ నిర్వహించి చికిత్స అందించి ఫాలోపు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న సందర్భాన్ని పురస్కరి ంచుకొని ప్రజలకు వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధుల పైన కలుషిత నీరు త్రాగడం, కుళ్ళిపోయిన ఆహారం తీసుకోవడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల పైన అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాలల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం పనితీరును పరిశీలించారు.ఫార్మసీ స్టోర్‌ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. వారితో మాట్లాడుతూ అత్యవసర సమయంలో కావలసిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఫార్మసిస్ట్‌కు సూచించారు. వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ కార్యక్రమాల పనితీరును మెరుగుపరచుకొని ఐపీ, ఓపీ సంఖ్య పెంచాలని పేర్కొన్నారు. అనంతరం అక్కడినుండి కొత్తగా నిర్మాణం అవుతున్న ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను పరిశీలించారు. భవన నిర్మాణం పూర్తి అయిన తర్వాత ప్రసవాలు చేయాలని సూచించారు. వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని అవసరం ఉన్నచోట్ల మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటు లో ఉండా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ కాశీనాథ్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అం జలి,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

మాదకద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగిందని ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడు మోడల్ స్కూల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కల్పించుటకు మాదకద్రవ్యాల వ్యతిరేకంగా అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుంది అని అన్నారు.

నవతెలంగాణ-తొగుట: మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పోలీసులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మంగళవారం పోలీస్ కమిషనర్ ఆదేశానుసారంగా తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. వాటి నివారణ మార్గాల పైన వ్యాసరచన, డ్రైవింగ్‌పై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఎవరు బానిస కావద్దని సూచించారు. వాటిని ఉపయోగించితే చాలా ప్రమాదమని వివ రించారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీ య స్థానం సాధించిన వారికి బుధవారం సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు.

నవతెలంగాణ-మద్దూరు: మాదక దవ్యాలకు యువత దూరంగా ఉండాలని మద్దూరు ఏఎస్ఐ జిల్లా జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన ,డ్రాయింగ్,ఉపన్యాస పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలు కావద్దని దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఆయన తెలిపారు. డ్రగ్స్ డ్రాయింగ్, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొ న్నారు.

నవతెలంగాణ-మర్కుక్: మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారంగా మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, మర్కుక్ కస్తూర్బా స్కూల్ విద్యార్థినిలకు డ్రగ్స్ వలన కలిగే నష్టాలు, దాని నివారణ మార్గాల పైన వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు మర్కుక్ ఎస్ఐ మధుకర్ రెడ్డి నిర్వహించారు. మొదటి ,ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు.

నవ తెలంగాణ- రాయపోల్, దౌల్తాబాద్: మాదకద్రవ్యాలు దుర్వినియోగం, గంజాయి అక్రమ రవాణా వంటి అంశాలపై సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కోసం వ్యాసరచన,డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగిందని రాయపోలు ఎస్సై రఘుపతి,బేగంపేట ఎస్సై భువనేశ్వర్,దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్‌దీప్ అన్నారు. మంగళవారం బేగంపేట,రాయపోల్,దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవంపై వ్యాసరచన,డ్రాయింగ్,ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారంగా రాయపోల్,బేగంపేట,దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన వ్యాసరచన పోటీలు,డ్రాయింగ్,ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానిస కావద్దని చాలా ప్రమాదమని అవగాహన కల్పించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మా గ్రామాలకు బస్సు సేవలు పునరుద్ధరించాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

తమ గ్రామానికి బస్సు సర్వీస్ నడిపి, తమ గ్రామంతో పాటు తమ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని బస్ డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డికి రాజాపేట మండలంలోని నర్సాపూర్ గ్రామ ప్రజలు, కొమురవెల్లి మండలంలోని రాం సాగర్ గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సిద్దిపేట నుండి కొమురవెల్లి, రాంసాగర్, రాజాపేట, జగదేవ్‌పూర్ మీదుగా ఈసీఐఎల్ వరకు బస్ సర్వీసు నడిపించారని, మధ్యలో బస్ సర్వీస్ సేవలు నిలిచిపోయాయని అన్నారు.తిరిగి సర్వీసు సేవలను పునరుద్ధరించాలని కోరినట్లు తెలిపారు.డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి,త్వరలోనే తమ గ్రామానికి సిద్దిపేట నుండి బస్ సర్వీస్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామ సర్పంచ్ గోపిరెడ్డి, మాజీ సర్పంచ్ ఉప్పలయ్య గౌడ్, రామిడి మోహన్ రెడ్డి, రామిడి అశోక్ రెడ్డి, ఎమ్మ భాస్కర్, ఇరిటపు రాజిరెడ్డి, దొబ్బసి శ్రీను అంబేద్కర్, ప్రకాష్, భాను, నర్సింహులు, మాలి మహేందర్, పాకనాటి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చరిత్రక నిర్ణయం



నవతెలంగాణ -ములుగు

ములుగు మండలంలో గజ్వేల్ నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షులు కడపల కృష్ణారెడ్డి రైతు రుణమాఫీ చరిత్రక నిర్ణయం అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో వ్యవసాయాన్ని పండుగగా చెయ్యాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం అని చెప్పారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దాఫాలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న క్యాబినెట్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు .రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. రైతు రుణమాఫీ కోసం దాదాపు 31 వేల కోట్లు తెలంగాణ రైతాంగానికి ఖర్చు చేస్తున్నట్లు హామీని ఆగస్టు 15లోపు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మీడియా సమావేశంలో తెలిపారు.కాంగ్రెస్ అంటేనే నిరంతరం రైతుల కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు.ఎంత కష్టమైనా రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలిపారు.

అమ్మాయిలు అభద్రత భావానికిలోను కావద్దు



సివిల్ జడ్జి శివరంజని

నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్ :

అమ్మాయిలు అభద్రత భావానికిలోను కాకుండా అన్ని సందర్భాలలో ధైర్యంగా ఉండాలని హుస్నాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శివరంజని అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని సర్ సీవీ రామన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు,న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శివరంజని మాట్లాడుతూ సమాజంలో విస్తరిస్తున్న మాదకద్రవ్యాల పట్ల అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరి వల్లనైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు ఏ విధంగా స్పందించాలనే విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జనరల్ రామకృష్ణ, హుస్నాబాద్ సివిల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీమోహన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి, జూనియర్‌న్యాయవాదులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక డంపుల సీజ్



నవ తెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి, గ్రామంలో మంగళవారం పోలీసులు, రెవెన్యూ అధికారులతో కలిసి ఇసుక డంపులపై దాడులు చేయడంతో 12 అక్రమ ఇసుక డంపులను గుర్తించి,150 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేసినట్లు చేర్యాల సిఐ శ్రీను, విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారం మేరకు రెవెన్యూ అధికారులతో కలిసి తాము అక్రమ ఇసుక డంపులపై దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో 12 ఇసుక డంపులు, 150 ట్రాక్టర్ల ఇసుక ఉన్నట్లు ఆయన తెలిపారు. అక్రమంగా ఇసుక డంపు చేసిన ఇసుకను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. చేర్యాల సర్కిల్ పరిధిలోని చేర్యాల, కొమరవెల్లి, మద్దూరు, దూల్మిట్ట, మండలాలలో ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి, కానిస్టేబుల్ సిద్ధార్థ, మహేందర్, రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశం కొరకు పోస్టర్లు విడుదల



నవ తెలంగాణ- సిద్దిపట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలలో 4 వ తరగతిలో అడ్మిషన్ పోస్టర్‌లను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నాగేందర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని హకింపేట్, కరీంనగర్ మరియు ఆదిలాబాద్‌లలో గల క్రీడా పాఠశాలల్లో 4 వ తరగతిలో ప్రవేశం కోసం ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ 3పాఠశాలల్లో బాలురకు 60 సీట్లు, బాలికలకు 60 సీట్లు మొత్తం 120 సీట్లు అందుబాటులో కలవని అన్నారు. విద్యార్థుల ఎంపిక 3 దశలలో ఉంటదని, మొదటి దశలో మండల స్థాయి ఎంపిక ఈ నెల 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నిర్వహించడం జరిగిందని, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రెండో దశలో ఈ నెల 29వ తేదీ జిల్లా స్థాయి ఎంపిక జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 8గం.30ని. నుంచి జరుగుతుందని అన్నారు. వీరిలో నుంచి 20 మంది బాలురు, 20 మంది బాలికలు మొత్తం 40 మంది విద్యార్థులను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి జూలై 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు హకింపేటలో జరిగే రాష్ట్ర స్థాయి సెలక్షన్ టెస్ట్‌కు పంపించడం జరుగుతుందని మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

మానేరు బ్రిడ్జి జేపీసీ మండలాధ్యక్షుడు నియమాకం



నవతెలంగాణ-బెజ్జంకి

శనిగరం, బెజ్జంకి, బేగంపేట, ఖాసీంపేట్, గన్నేరువరం మీదుగా కరీంనగర్ వరకు మానేరు బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని సాధన జేఏసీ కమిటి ఏర్పాటు చేశారు. బెజ్జంకి మానేరు బ్రిడ్జి సాధన జేఏసీ మండలాధ్యక్షుడిగా దోనే వెంకటశ్వర్‌రావును నియమించి నట్ల జేఏసీ కన్వీనర్ సంపత్ ఉదయ్ కుమార్ మంగళవారం తెలిపారు.

పాలకేంద్రం అధ్యక్షునిగా సుమన్



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని కరీంనగర్ మిల్క్ ప్రోడ్యూసర్ కంపెనీ పాలకేంద్రం అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన బండ సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం డెయిరీ సూపర్‌వైజర్ కర్ణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రానున్న రోజులలో డైరీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రఘునందన్ రావుకు ఆర్థిక శుభాకాంక్షలు



నవతెలంగాణ-తొగుట

ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన రఘునందన్ రావుకు ఆర్థిక శుభాకాంక్షలని బీజేపీ తొగుట మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం ముదిరాజ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మెదక్ ఎంపీ పదవితో పాటు మరిన్ని పదవులు చేపడతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తోగుట మండల ఉపాధ్యక్షుడు నంట స్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి తొలుకంటి రాజు, బాల్ రెడ్డి, చిక్కుడు లింగం, సంతోష్, స్వామి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ



నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

సిద్దిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూకేజీ నుంచి ఏడవ తరగతి విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎర్ర ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ విద్య అందరికీ అందాలనే ఉద్దేశంతో సహృదయంతో ప్రభుత్వ పాఠశాలలో తనవంతుగా సహకారం చేశానని అన్నారు. దేశంలో గొప్ప గొప్ప మహానుభావులు ఉన్నత శిఖరాలకు వెళ్లినటువంటి వారు అందరూ ప్రభుత్వ విద్యను అభ్యసించిన వారేనని అన్నారు. విద్య అనేది దేశ అభ్యున్నతికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి విద్య అందుబాటులో ఉండాలని తన వంతు సహకారంగా ఎన్నో కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు ప్రభుత్వ స్కూల్లో నోట్ బుక్స్ పంపిణీ చేయడం చాలా సంతోషకరమని అన్నారు . అదేవిధంగా పేద,మధ్య తరగతి విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి సహకారం అయినా అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీడీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్, మాజీ సర్పంచ్ ముత్యాల దేవేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వీద్ చెలి, శ్రీనివాస్, దివ్య, రవీందర్, గ్రామస్తులు స్వామి, చింటూ, శివరాజు ,రాకేష్ ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-బెజ్జంకి

మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మండలలోని కల్లెపల్లి,బెజ్జంకి ప్రభుత్వ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వల్ల ప్రజలకు జరిగే నష్టాల అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మంగళవారం నిర్వహించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణాకు వ్యతిరేకంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని పోలీసులు తెలిపారు. నేడు విద్యార్థులచే ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ కృష్ణా రెడ్డి తెలిపారు.

నవతెలంగాణ-నార్సింగి

ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాల వాడకం పెరగడం, వాటి నియంత్రణ కొరకు ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం కనబడుతుంది. మాదక ద్రవ్యాలకు ఎక్కువ శాతం యువత ఆకర్షితులై తమ బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మాదక ద్రవ్యాల నివారణకై ప్రభుత్వం విద్యార్థులలో, పిల్లలలో వాటిపై అవగాహన పెంచడానికి ప్రయత్నాలు చేస్తుంది. మాదక ద్రవ్యాల పట్ల పిల్లల్లో అవగాహన కొరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు మురళీ మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల పై వ్యాస రచన, చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్ఐ మాణిక్ ప్రభు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాణిక్ ప్రభు విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల జీవితాలపై పడే దుష్పరిణామాలను వివరించారు. చెడు స్నేహాల వల్ల చెడు వ్యసనాలకు ఎక్కువగా అలవాటు పడతారని, స్నేహం చేసే ముందు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఒక సారి మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన తర్వాత విచక్షణ కోల్పోతారని, వాటికి బానిసలుగా మారి వాటికి సమకూర్చుకోవడానికి అసాంఘిక కార్యకలాపాలు చేయాల్సి వస్తుందని, మత్తులో ఎంతటి ఘోరాన్నైనా చేసేస్తారని, దానివల్ల బంగారు భవిష్యత్తును కోల్పోయి జైలు పాలు అవుతారని వివరించారు. మాదక ద్రవ్యాలు, ఇతరత్రా చెడు వ్యసనాలతో దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏం.ఎస్.ఓ రామకృష్ణా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

జిల్లా కలెక్టర్ మిక్కిలిని మను చౌదరి

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమం అమలుపై చర్చించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ జీవనోపాదులను పెంపొందించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాలోని మహిళలు గరిష్టంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో మహిళా శక్తి పాలసీ ద్వారా 2024-25 ఆర్థిక



సంవత్సరంలో 15185 యూనిట్లతో 18788 మంది %ూాం+% సభ్యులకు బ్యాంకు లింకేజీ / స్త్రీ నిధి / ఎమ్. యస్ ద్వారా 189 కోట్ల 12 లక్షల రూపాయలతో లబ్ధి చేకూర్చేందుకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. %ూాం+% మహిళలకు పాడి గేదలు/ ఆవులు, పెరటి కోళ్లు, పౌల్ట్రీ మదర్ యూనిట్, మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్, మిల్క్ పార్లర్, కష్టం హేరింగ్ సెంటర్స్, మీసేవ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్, మిల్క్ పార్లర్స్, స్టిచ్చింగ్ సెంటర్స్, ఈవెంట్ మేనేజ్మెంట్, ఎంఎస్ క్యాంటీన్లు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ సోలార్ యూనిట్స్ అందించుటకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. రొటీన్ గా కాకుండా జిల్లాలో ఏ యూనిట్లను స్థాపించడం ద్వారా ఆ యూనిట్లు విజయవంతంగా నడిచి మహిళా సంఘాలకు అధిక లాభాలను ఆదించిపెట్టేలా యూనిట్ల ఎంపిక జరగాలని అన్నారు. యూనిట్ల ఎంపిక జరిగేటప్పుడు సంబంధిత శాఖల అధికారులతో చర్చించి ఎంపిక చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ జయదేవ్, జిల్లా అశోక్ సంవర్తకశాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి, ఏడి ఫిషరీస్ మల్లేశం, ఎల్డిఎం హరిబాబు, ఈడియం ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారి మహేష్, జిఎం ఇండస్ట్రీస్ గణేష్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు..

ఢిల్లీలో ఎంపీని కలిసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-తొగుట

మెదక్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన రఘునందన్ రావుకు శుభాకాంక్షలు తెలిపామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూరెడ్డిగారి విభీషణ్ రెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు. మంగళవారం ఢిల్లీలో రఘునందన్ రావు మెదక్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వెస్టన్ కోర్టులో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ప్రకటన ద్వారా తెలిపిన వివరాల ప్రకారం ఎంపీ శ్రమ, కార్యకర్తల కష్టం వృధాగా పోలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. మంచి చేసేవాళ్లకు అంతా మంచే జరుగుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యేగా రఘునందన్ రావు ఓడిపోయిన ప్రస్తుతం మెదక్ పార్లమెంట్ స్థానంలో భారీ మెజార్టీతో విజయం సాధించడం గర్వకార ణం అన్నారు. రఘునందన్ రావు ఎంపిగా ఢిల్లీలో ప్రమాణస్వీకారం చేయడం చాలా సంతోష కరమని అన్నారు. భవిష్యత్తులో మంచి హోదాకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నామని చెప్పారు. ఈ గెలుపునకు కారణమైన మెదక్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల ఉపాధ్యక్షులు ఐలి గొండ చంద్రశేఖర్ గౌడ్, సిద్దిపేట జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు దాసరి కళ్యాణ్ దాస్, చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు, గుడికందుల మాజీ ఉపసర్పంచ్ మల్లు గారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్



పార్లమెంట్‌లో మంగళవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు బీజేపీ నాయకులు రఘునందన్‌రావు ప్రమాణ స్వీకారానికి గజ్వేల్ మండలం బీజేపీ నాయకులు సురేష్ తరలి వెళ్లారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఎంపీని కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం గజ్వేల్ మండలం బీజేపీ నాయకులు బండారు మహేష్ సైతం ఎంపీ రఘునందన్‌రావును కలిసి అభినందనలు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం..!

-మాజీ ఎమ్మెల్యే 6తీష్ కుమార్



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

బీఆర్ఎస్ కార్యకర్తలకు ఏలాంటి ఆపద వచ్చిన బీఆర్ఎస్ పార్టీతో పాటు నేను అండగా ఉంటానని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చిగురుమామిడి మండలం నవాబ్‌పేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త బొయిని వెంకటయ్య ప్రమాదవశాత్తు మరణించగా పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ. 2 లక్షల విలువైన చెక్కును అందజేశారు. ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బ్యాంక్ మేనేజర్

నవ తెలంగాణ -సిద్దిపేట కలెక్టరేట్

నూతన లీడ్ డిస్ట్రిక్ట్ మెనెజర్‌గా బాద్యతలు స్వీకరించిన బి.హరిబాబు అనంతరం మంగళవారం, సమీకృత జిల్లా కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి గారిని కలిసి మొక్కను అందజేశారు. ఇదివరకు దుద్దెడ యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా పనిచేసిన హరిబాబు ఎల్‌డీఎం పదోన్నతి పొందారు. ఇదివరకు పనిచేసిన ఎల్‌డీఎం సత్యజిత్ వేరొక ప్రాంతానికి బదిలీపై వెళ్లడం జరిగిందని తెలిపారు. వీరి వెంట ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ వికాస్ ఉన్నారు.

గుండారం గౌడ సంఘ అధ్యక్షుడిగా బుర్ర రాజయ్య



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరధిలోని గుండారం గ్రామ గౌడ సంఘాధ్యక్షుడిగా బుర్ర రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ కమిటీ కార్యవర్గ సభ్యులను పలువురు గ్రామస్తులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, బాలయ్య,నరేష్,రాములు తదితరులు ఉన్నారు.

గ్రామంలో యువకులు మత్తు పదార్థాలు బానిస కావద్దు

నవ తెలంగాణ - మిరుదొడ్డి

గ్రామాల్లో యువకులు మద్యానికి మత్తు పదార్థాలకు బానిస కావద్దని దుబ్బాక సీఐ శ్రీనివాస్ అన్నారు అక్బర్పేట భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో విద్యార్థులకు అవగాహన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం దుబ్బాక సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజీపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన వ్యాసరచన పోటీలు డ్రైవింగ్ ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఎవరు కూడా బానిస కావద్దని చాలా ప్రమాదమని అవగాహన కల్పించారు.